APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

## సంఘటితంగా ఉద్యమించి హక్కులు సాధించుకుందాం

బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య

14న రాష్ట్ర బంద్ వాయిదా
18న తెలంగాణ బంద్

2లో..

## నేడే ఉప ఎన్నికకు నోటిఫికేషన్..!!



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నగారాలో నేడు కీలక ఘట్టానికి అడుగు పడనుంది. సోమవారం ఎన్నికల సంఘం ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనుంది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | సోమవారం, 13 అక్టోబర్ 2025, 11 అక్టోబర్ 2025 | సంపుటి : 17 సంచిక : 44 | పేజీలు 12 | వెల : 5/-



# 'నీ కొడుకును ఎంపీగా గెలిపించింది మేం కాదా?'..

### వివేక్‌పై మంత్రి అడ్లూరి ఫైర్

**హైదరాబాద్:(నీలగిరివార్త):** కులం ఆధారంగా తనపై కుట్రలు, విమర్శలు చేస్తున్నారు.. చేయిస్తున్నారు అని మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మంత్రి అడ్లూరి లక్ష్మణను రెచ్చగొట్టి తనపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి లక్ష్మణ్ నాపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో తెలియట్లేదు, సభలు, సమావేశాలు జరిగే సమయంలో ఆయన వచ్చినప్పుడు నేను వెళ్లిపోతున్నా న నేది తప్పు, లక్ష్మణ్‌ను రాజకీయంగా ప్రోత్సహించింది మా నాన్నే, ఆ విషయాన్ని అడ్లూరి మర్చిపోయారు.. నాకు మంత్రి పదవిపై వ్యామోహం లేదు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే వ్యక్తిగతంగా నాకు మంచి పేరు వస్తుందనే ఈ కుట్ర చేస్తున్నారని మంత్రి వివేక్ సంచలన వ్యాఖ్యలు చేశారు.తాజాగా వివేక్ వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందించారు. ఆదివారం సాయంత్రం ఆయన ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో మాట్లాడుతూ.. ముగిసిన వివాదాన్ని వివేక్ మళ్లీ తెరమీదకు తెస్తున్నారు.. ఇక నేను ఏం మాట్లాడను.. వివేక్ అంశాన్ని అధిష్టానం చూసుకుంటుంది. వివేక్ వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా.. వివేక్ కొడుకును ఎంపీగా గెలిపించింది ఎవరో ఆయనకు కూడా తెలుసు.. ఎవరు ఎవరిని అవమానిస్తున్నారో చర్చకు సిద్ధం' అని వివేక్‌కు అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.



# కులం ఆధారంగా నాపై కుట్రలు చేస్తున్నారు

### మంత్రి వివేక్

**హైదరాబాద్:(నీలగిరివార్త):** సామాజిక మాధ్యమాల్లో టార్గెట్ చేసి.. కులం ఆధారంగా తనపై కుట్రలు, విమర్శలు చేస్తున్నారని మంత్రి వివేక్ ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లో జరిగిన మాలల ఐక్య సదస్సులో మాట్లాడిన ఆయన.. అడ్లూరి లక్ష్మణ్‌ను రెచ్చగొట్టి తనపై విమర్శలు చేయించారన్నారు. "జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలిస్తే తనకు మంచి పేరు వస్తుందని కుట్ర చేస్తున్నారు. లక్ష్మణ్ నాపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఆయన వచ్చినప్పుడు నేను వెళ్లిపోతున్నాననేది అబద్ధం. లక్ష్మణ్‌ను రాజకీయంగా ప్రోత్సహించింది మా నాన్న వెంకటస్వామి. ఈ విషయాన్ని ఆయన మర్చిపోయారు. నాకు మంత్రి పదవిపై వ్యామోహం లేదు" అని అన్నారు.

# కారు కావాలా.. బుల్డోజర్ కావాలా?

## హైదరాబాద్ అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ మళ్లీ రావాలి

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

### చెర్క మహేశ్ చేరిక సందర్భంలో కేటీఆర్ వ్యాఖ్యలు



**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:** హైదరాబాద్‌లో అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ మళ్లీ రావాలని, అది జూబ్లీహిల్స్ నుంచి మొదలు కావాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ షేక్‌పేట డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు చెర్క మహేశ్‌కు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు.అన్ని అబద్ధా లు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని, ఈ రెండేళ్లలో ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ చేయలేకపో యిందని మండిపడ్డారు. ఒక్క ఇల్లు కట్టలేదు..ఒక్క ఇటుక పెట్టలేదు..కానీ రూ.2.30 లక్షల కోట్లు అప్పు మాత్రం చేసిందని కేటీఆర్ విమర్శించారు. గరీబోళ్ల ఇండ్లు ఎక్కడుంటే అక్కడికి బుల్డోజర్లు పంపించి

-మిగతా 2లో

## RTI చట్టానికి బీజేపీ తూట్లు

- విజిల్ బ్లోవర్లకు రక్షణ కల్పించాలి.. టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్:(నీలగిరివార్త):** డీపీడీపీ చట్టం లోని సమాచార హక్కు చట్టం(RTI)ని బలహీనపరిచే సెక్షన్ 44(3) సవరణలను పునఃపరిశీలించాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. 2019 సవరణలను రద్దు చేసి కమిషన్ల స్వతం త్రతను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాం డ్ చేస్తోందన్నారు. RTI అమలుకు 20 ఏళ్లు పూర్తి కావడం సందర్భంగా ఆయన గాంధీభవన్‌లో మీడి యాతో మాట్లాడా రు. యూపీఏ ప్రభుత్వం అమలు చేసిన చారిత్రాత్మక చట్టాల ప్రాధాన్య తను ఆయన గుర్తుచేశారు. 'డా. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ

-మిగతా 2లో



# ఎస్సారెస్పీ-2కి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు

### 'ఎస్సారెస్పీ రెండోదశ'కు దామోదర్‌రెడ్డి పేరు

### సంతాప సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

**సూర్యాపేట నీలగిరివార్త:** నల్గొండ జిల్లాలో తాగు, సాగునీటి అవసరాల కోసం ఎస్సారెస్పీ రెండో దశ(స్టేజీ-2)ను తీసుకురావడానికి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పోరాటం చేశారని.. ఈ ప్రాంత కార్యకర్తల, ప్రజల కోరిక మేరకు ఆ కాలువకు ఆర్‌డీఆర్ ఎస్సారెస్పీ స్టేజీ-2గా నామకరణం చేస్తున్నా మని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు 24 గంటల్లో జీవో ఇస్తామన్నారు. సూర్యాపేట జిల్లా తుంగ తుర్తిలో ఆదివారం నిర్వహించిన దామో దర్‌రెడ్డి సంతాప సభలో సీఎం ప్రసం గించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలతో కలిసి దామోదర్‌రెడ్డి చిత్రపటం వద్ద సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "ఆయన మరణం అత్యంత బాధాకరం. కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కోసం ఆస్తులను అమ్ముకున్న నిస్వార్థ నాయకుడు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసి టైగర్ దామన్నగా ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ విముక్తి కోసం పోరాడారు. గోదావరి జలాల కోసం ఉద్యమించి ఎస్సారెస్పీ స్టేజీ-2 ద్వారా సాగు, తాగునీటి కష్టాలు తీర్చారు" అని

-మిగతా 2లో

# మద్యం నకిలీకి చెక్

### 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్' • ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**ఉండవల్లి,(నీలగిరివార్త):** రాష్ట్రానికి కల్తీ మద్యం వైకాపా ప్రభుత్వం నుంచి వారసత్వ సంపదగా వచ్చిందని ముఖ్య మంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. నకిలీ మద్యం కేసులో షాకింగ్ వార్తలు బయటకు వస్తున్నాయని, దీనిపై ప్రస్తుతం మాట్లాడదలచుకోలేద న్నారు. కల్తీ మద్యంపై విచారణకు జీవీజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉండవల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో.. నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించేందుకు రూపొం దించిన 'ఏపీ ఎక్సైజ్‌సురక్షా యాప్'ను చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం

-మిగతా 2లో

# హైకోర్టులో వాదనలు వినిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### కిషన్‌రెడ్డి



**హైదరాబాద్:(నీలగిరివార్త):** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు వినిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శిం చారు. ఆదివారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. "కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఉన్నంత మాత్రాన రిజర్వేషన్ల విషయంలో ఏం చేయగలడు. సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా రాష్ట్రపతి కూడా ఏం చేయలేరు. మహారాష్ట్రలో మా ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఏం చేయల ేకపోయాం. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా అక్కడ.. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. సుప్రీంకోర్టులో.. రిజర్వేషన్ల కు 50శాతం క్యాప్ పెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 50శాతం క్యాప్‌నకు వ్యతిరేకంగా వాదనలు వినిపించడంలో విఫలమైంది. ఇప్పుడు హైకోర్టులో వాదనలు వినిపించడంలో విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తాం. బీసీ రిజర్వేషన్ల కోసం భాజపా పూర్తి మద్దతు ఉంటుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం 3 పేర్లను జాతీయ పార్టీకి పంపించాం. పార్లమెంటరీ బోర్డు మీటింగ్ తర్వాత అభ్యర్థి ప్రకటన ఉటుంది" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# తెలంగాణ బీసీ జేఏసీ ఏర్పాటు..

### ఛైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్:(నీలగిరివార్త):** తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాష్ట్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో 'తెలంగాణ బీసీ జేఏసీ' ఏర్పాటు చేశారు. జేఏసీ ఛైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వైస్ ఛైర్మన్‌గా వీజీ నారగోని వ్యవహరించనున్నారు. బీసీ జేఏసీలో ముఖ్యమైన ఆరుగురితో కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీల నినాదాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రంలో ఉద్యమం బలంగా జరిగితే.. కేంద్రంపై ప్రభావం పడుతుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ఏ అంశం మీద కోర్టు స్టే ఇచ్చిందని కృష్ణయ్య ప్రశ్నించారు. "ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ్డాక స్టే ఇవ్వకూడదు. బీసీలకు న్యాయం కోసం ఈ నెల 18న బంద్‌కు పిలుపునిచ్చాం. అన్యాయాన్ని 76 ఏళ్లుగా బీసీలు భరిస్తూ వస్తున్నారు. బీసీలకు అన్యాయంతోపాటు ఇప్పుడు అవమానం జరిగింది. చట్టసభల్లో బిల్లు పెట్టే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్దాం" అని కృష్ణయ్య పిలుపునిచ్చారు.

# నామినేషన్ దాఖలుకు మార్గదర్శకాలు విడుదల

నీలగిరివార్త: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేం దుకు సహకరించాలని జిల్లా ఎన్నికల విభాగం అధికారులు కోరారు. అర్హత కలిగిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు నిబంధనలు పాటించాలని సూచించారు.

### నామినేషన్ దాఖలుకు మార్గదర్శకాలు

- అవసరమైన ఫారాలు ఫాం 2 బి (నామినేషన్), ఫాం 26 (అఫిడవిట్-అన్ని కాలమ్స్ తప్పనిసరి, నోటరైజ్ చేయాలి)
- సమయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు (పబ్లిక్ హాలిడేలు, 2వ, 4వ శనివారాలు మినహాయింపు)
- నామినేషన్ దాఖలు చేయగలవారు అభ్యర్థి లేదా ప్రతిపాదకుల్లో ఒకరు అయి ఉండాలి
- ఫోటో పరిమాణం 2%×%2.5 సెం.మీ
- అభ్యర్థి కనీస వయస్సు 25 సంవత్సరాలు
- గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులు-ఒక్క ప్రతిపాదకుడు (నియోజకవర్గ ఓటరు)గా ఉండాలి
- స్వతంత్ర/గుర్తింపు లేని పార్టీ అభ్యర్థులైతే 10 ప్రతిపాదకులు (అందరూ నియోజకవర్గ ఓటర్లు)గా ఉండాలి
- ఇతర నియోజకవర్గ అభ్యర్థులు - సంబంధిత ఈఆర్వో నుంచి ఓటర్ల వివరాలు సమర్పించాలి నామినేషన్ సమయంలో పరిమితులు
- వాహనాలు : ఆర్వో/ఏఆర్వో కార్యాలయం 100 మీటర్ల పరిధిలో గరిష్టంగా మూడు వాహనాలు
- ప్రవేశించగల వ్యక్తులు: గరిష్టంగా 5 (అభ్యర్థి సహా).

# సంఘటితంగా ఉద్యమించి హక్కులు సాధించుకుందాం

## బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య

## 14న రాష్ట్ర బంద్ వాయిదా....18న తెలంగాణ బంద్



ఖైరతాబాద్,(నీలగిరివార్త): దశాబ్దాలుగా పోరాటాలు నిర్వహించి రిజర్వేషన్లు సాధించుకునే తరుణంలో ఆ ఫలాలు దక్కకుండా చేస్తున్నా రని, సంఘటితంగా ఉద్యమించి హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. లక్డీకాపూల్‌లోని హెూటల్ అశోకాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుజ్జ సత్యం అధ్యక్షతన ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చిన నాటి నుంచి బీసీలు తమ హక్కులకు నోచుకోకుండా పోయారని, ఎన్ని ప్రభుత్వాలు మారినా వారి బతుకు లు బాగపడడం లేదన్నారు.ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్లు సైతం అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. కేసు వేసిన రోజు కాని, వాదో పవాదాలు జరుగుతు న్నప్పుడు కాని, సుప్రిం కోర్టుకు పోయినప్పుడు కాని కోర్టు స్టే ఇ వ్వాల్సి ఉందని, అలా కాకుండా ఎన్నికల నోటి ఫికేషన్ వచ్చిన తర్వాత స్టే ఇచ్చిన చరిత్రలో ఇప్పటి వరకు దేశంలో లేదన్నారు. ఎన్నికల నోటిఫికేషన్లు ఇచ్చిన తర్వాత ఇలాంటి కేసుల్లో స్టే ఇవ్వరాదని సుప్రిం కోర్టు స్వయంగా తీర్పునిచ్చిందన్నారు. ఇకనుంచి రిజర్వేషన్ల కోసం అడుక్కునే ఆలోచన పోవాలని, పోరాటాల ద్వారానే సాధించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయి నుంచే కార్యాచరణ సిద్ధం చేయ ాలని, 14న జరిగే రాష్ట్ర బంద్‌ను వాయిదా వేస్తున్నామని, 18న తెలంగాణ బంద్ నిర్వ హించాలని నిర్ణయించామని, బీసీ ప్రజలంద ూరూ స్వచ్ఛందంగా బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలం గాణ బీసీ జేఏసీ నూతన కమిటీని ప్రకటించా రు. చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వైస్ చైర్మన్‌గా వీజీఆర్ నారగోని, వర్కింగ్ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్, కో చైర్మన్లుగా రాజారాం యాదవ్, దాసు సురేశ్, కోఆర్డినేటర్‌గా గుజ్జ కృష్ణ ఎన్నుకున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ సంఘం అధ్యక్షురాలిగా బాలకృష్ణ చిన్న కుమార్తె ఎన్నిక



నీలగిరివార్త:రాష్ట్ర ఆర్చరీ సంఘం నూతన కార్యవర్గం కొలువైంది. ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఎన్నికల్లో నటుడు నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె నందమూరి తేజస్విని అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆర్చరీ సంఘం పదవుల కోసం నిర్వహించిన ఎన్నికల ఫలితాలను తాజాగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ సంఘం చైర్మన్‌గా చేరుకురి సత్యనారాయణ, పి. సత్యనారాయణ, వి.వి. జనార్ధన్ రెడ్డి చీఫ్ పేట్రన్లుగా, బేవర వెంకట రమణ జనరల్ సెక్రటరీగా, చేరుకురి కృష్ణ కుమారి ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. నూతన బృందం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆర్చరీ క్రీడకు మరింత ప్రాధాన్యం కల్పించి యువతను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా సంఘ వర్గాలు తెలిపాయి.

# RTI చట్టానికి బీజేపీ తూట్లు

-మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం, శ్రీమతి సోనియా గాంధీ గారి దూరదృష్టి నాయకత్వంలో RTI, MGNREGA, అటవీ హక్కుల చట్టం, విద్య హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం వంటి ప్రజా ప్రయోజన చట్టాలను అమలు చేసింది. ఇవి దేశ ప్రజాస్వామ్యానికి బల మైన పునాదిగా నిలిచాయి' అని అన్నారు. RTI చట్టం పేద, అణగారిన వర్గాలకు జీవనరేఖగా మారి, సరుకుల పంపిణీ, పెన్షన్‌లు, బకాయిలు, స్కాలర్‌షిప్‌లు వంటి హక్కులను సాధించుకునే శక్తిని ప్రజలకు ఇచ్చిందని చెప్పారు.అయితే, 2014 నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం RTIకి తూట్లు పొడుస్తోందని ఆరోపించారు. 2019లో చేసిన సవరణల ద్వారా సమాచారం కమిషన్ల స్వతంత్రతను తొలగించి, పదవీకాలం, సేవా షరతులను కేంద్రం ఆధీనంలోకి తీసుకువచ్చారని తెలిపారు. అదేవిధంగా 2023లో తీసుకొచ్చిన డిజి టల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం ద్వారా ప్రజా ప్రయోజన సమాచారాన్ని కూడా మినహాయింపుగా మార్చి, పారదర్శకతను దెబ్బతీశారని అన్నారు. స్వయం ప్రతిపత్తితో నిర్వహించే RTI కమిషనర్లు కేంద్రం ఒత్తిడిలకు తల్లోగే పరిస్థితి ఏర్పడింద న్నారు. కేంద్ర సమాచారం కమిషన్ ప్రస్తుతం 11 పోస్టులకు బదులుగా కేవలం 2 కమిషనర్లతోనే పనిచేస్తోందని తెలిపారు. 2025 సెప్టెంబర్ తర్వా త చీఫ్ కమిషనర్ పదవి కూడా ఖాళీగా ఉంటుంది. ఇంతకంటే దుర్మార్గం లేదు.. అని మండిపడ్డారు.

భోపాల్‌కు చెందిన పర్యావరణ కార్యకర్త షెహ్లా మసూద్ అక్రమ మైనింగ్ బహిర్గతం చేస్తూ ఉండగా ఇంటి వద్దే కాల్చి చంపబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు RTI యాక్టివిస్టుల్లో భయాన్ని పెంచాయన్నారు. విజిల్ బ్లోవర్స్ ప్రొటెక్షన్ చట్టం.. ఈ చట్టం యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టి పార్లమెంట్ ఆమోదించినప్పటికీ 2014 నుంచి ఇప్పటి వరకు అమలు కాలేదని అన్నారు. కేంద్ర & రాష్ట్ర కమిషన్లలో ఖాళీలను తక్షణమే పారదర్శకంగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. RTI వినియోగదారులు, విజిల్ బ్లోవర్లకు బలమైన రక్షణ కల్పించాలన్నారు. కమిషన్లలో జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు వంటి విభిన్న వర్గాల ప్రతినిధులను అవకాశం కల్పించాలన్నారు. చట్టాలను కాపాడుకోవడానికి పౌరులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# పర్యటిస్తూ..పలకరిస్తూ..!!

## డివిజన్ల వారీగా ప్రజాప్రతినిధుల ఇంటింటి ప్రచారం

### బీఆర్ఎస్ నేతల పాదయాత్రకు జనం' నీరాజనం '

### పండుగ వాతావరణంలో సాగుతున్న ప్రచార శైలి



(నీలగిరివార్త):జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, శ్రేణులు ప్రత్యేక వ్యూహాలతో ప్రచార పర్వాన్ని సాగిస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పటికే నియోజకవర్గంలో డివిజన్ల వారీగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. నేటి నుంచి బూత్ స్థాయి సమావేశాలకు శ్రీకారం చూడుతున్నారు. ఒకవైపు సమావేశాలు మరోవైపు చేరికలతో పార్టీలో జోష్ పెంచారు. ఈ నేపథ్యంలోనే డివిజన్ల వారీగా మాజీ మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండటం, ప్రజలు అడుగడుగునా నీరాజనం పడుతున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ..ఓటు అభ్యర్థిస్తూ ముందుకు వెళ్తున్న అభ్యర్థులకు వాడవాడలా, కాలనీలు బ్రహ్మరథం పడుతున్నారు. 22 నెలలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, కారు కావాలా? బుల్డోజర్ కావాలా? అంటూ ప్రచారాన్ని హీటెక్కించారు. ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీల కంటే ముందున్న బీఆర్ఎస్ జాతీయ పార్టీల డిపాజిట్లను గల్లంతు చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పావులు కదుపుతున్నారు. కలిసి వచ్చే ఇతర పార్టీల నేతలకు గులాబీ కండువాలు కప్పుతూ నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెమటలు పట్టిస్తున్నారు. అన్ని వర్గాల మద్దతును కూడగడుతూ ప్రత్యర్థులకు వెన్నులో వణుకుపుట్టిస్తున్నారు..

# కారు కావాలా.. బుల్డోజర్ కావాలా

-మొదటి పేజీ తరువాయి

ఇండ్లు కూలగొట్టిస్తున్నాడని రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా? బుల్డోజరు కావాలా నిర్ణయించుకోవాలని సూచిం చారు. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రస్తుతం రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది ఎవరో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. రెండు సంవత్సరాల్లో సంపాదించిన మొత్తం అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్‌లో ఖర్చు పెడుతారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మోరీలో వేసినట్లేనని చెప్పారు. జూబ్లీహిల్ ఉప ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉన్నదని కేటీఆర్ చెప్పారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతేనే నెలకు రూ.4వేల పెన్షన్ వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# భాజపా, జేడీయూకు చెరో 101 స్థానాలు..

## ఎన్డీయే సీట్ల సర్దుబాటు ఖరారు!



బిహార్ ఎన్నికల ( నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఖరారైంది. భాజపా, జేడీయూలు చెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్) 29 స్థానాల్లో బరిలో దిగనుంది. కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం)కు, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుశ్వాహా సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌మోర్చా (ఆర్ఎల్ఎం)కు ఆరు చొప్పున సీట్లు కేటాయించారు. కూటమి పక్షాలు ఈ సర్దుబాటును స్వాగతించాయని కేంద్రమంత్రి, భాజపా సీనియర్ నేత ధర్మేంద్ర ప్రధాన్ ట్వీట్ చేశారు. బిహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2020 ఎన్నికల్లో నీతీశ్ పార్టీ 115 స్థానాల్లో బరిలో దిగగా.. కాషాయదళం 110 సీట్లకు పోటీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే 22 సీట్లలో పోటీ చేసిన ఎల్‌జేపీ (రాంవిలాస్).. ఈసారి అదనంగా మరో ఏడు స్థానాల్లో అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. మరోవైపు.. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి (మహాగఠ్‌బంధన్)లో సీట్ల సర్దుబాటుపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్జేడీ 135-140 స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ 70 సీట్లు అడుగుతుండగా 50-52 వరకు ఇస్తామంటోంది. బిహార్‌లో వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# మద్యం నకిలీకి చెక్

-మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. నకిలీ మద్యంపై సిట్ బృందంతో మొత్తం ప్రక్షాళన చేస్తామన్నారు. సిట్‌లో రాహుల్‌దేవ్ శర్మ, కె.చక్రవర్తి, మలికా గార్గ్ సభ్యులుగా ఉంటారని చెప్పారు."నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించేందుకు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్' ను డిజైన్ చేశాం. స్కాన్ చేస్తే చాలు.. ఆ సీసాకు సంబంధించిన వివరాలన్నీ తెలుస్తాయి. ఎక్కడ అమ్ముతారో అక్కడే జియో ట్యాగింగ్ అవుతుంది. మరోచోట అమ్మేందుకు వీల్లేదు. అలా చేస్తే నేరం కూడా. స్కాన్ చేశాక తయారీ కేంద్రం, తేదీ, బ్యాచ్ అన్నీ వివరాలు తెలుస్తాయి. ప్రస్తుతం గూగుల్ ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంది. వినియోగదారులు డౌన్‌లోడ్ చేసుకోవ చ్చు. ఈ యాప్, యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూస్తాం. నకిలీ మద్యం కేసులో ఎలాంటి రాజీ లేదు.. మొత్తం ప్రక్షాళన చేస్తాం. బెల్ట్ షాపుల్లో అమ్మేవారిపై కఠిన చర్యలు ఉంటాయి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి, మరో వైపు కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని గత పాలకులు చిన్నాభిన్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ మద్యాన్ని చట్టబద్ధం చేసి మరీ నేర సామ్రాజ్యం సృష్టించారని మండిపడ్డారు. కల్తీ మద్యం నివారణకు సిట్, గంజాయ్ నివారణకు ఈగల్ బృందాలు ఏర్పాటు చేసి కట్టడి చేశామని సీఎం వెల్లడించారు. ఇంత చేస్తు న్నా కొందరు బరితెగిస్తే చూస్తూ ఊరుకుంటామా అని హెచ్చ రించారు. నేరస్థులు ఏ ముసుగులో వచ్చినా కట్టడి చేసి తీరుతా మని తేల్చిచెప్పారు. ఎంతటి వారైనా, ఎవరైనా ఉపేక్షించేది లేద ని సీఎం స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో తప్పులు చేస్తే ఉపేక్షించే సమస్యే లేదన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం చెప్పారు.



## లోకల్ ట్రైన్‌లో సీటు దొరకలేదని..

# ప్రయాణికులపై కారం చల్లిన మహిళ

నీలగిరివార్త:లోకల్ ట్రైన్‌లో సీటు దొరకపోవడంతో ఒక మహిళ ఆగ్రహించింది. ప్రయాణికులపై కారం చల్లుతానని బెదిరించింది. ఒక మహిళ జోక్యంతో మరింత రెచ్చిపోయింది. ఆ కంపార్ట్‌మెంట్‌లో పెప్పర్ చల్లింది. దీంతో కారం ఘాటుకు కొందరు ఇబ్బందులకు గురయ్యారు.కోల్‌కతా: లోకల్ ట్రైన్‌లో సీటు దొరకపోవడంతో ఒక మహిళ ఆగ్రహించింది. ప్రయాణికులపై కారం చల్లుతానని బెదిరించింది. ఒక మహిళ జోక్యంతో మరింత రెచ్చిపోయింది. ఆ కంపార్ట్‌మెంట్‌లో పెప్పర్ చల్లింది. దీంతో కారం ఘాటుకు కొందరు ఇబ్బందులకు గురయ్యారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. లోకల్ రైలు సీల్దా స్టేషన్ చేరగా ఒక మహిళ ఎక్కింది. ఆమెకు సీటు దొరకకపోవడంతో అసహనం వ్యక్తం చేసింది. హ్యాండ్ బ్యాగ్ నుంచి పెప్పర్ స్ప్రే డబ్బా తీసింది. ప్రయాణికుల ముఖంపై చల్లేందుకు ప్రయత్నించింది.

# డేటింగ్‌లో ట్రూడో.. పాప్‌స్టార్‌తో సరసాలు!



నీలగిరివార్త:కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో .. అమెరికన్ పాప్‌స్టార్ కేటీ పెర్రీతో డేటింగ్‌లో ఉన్నారంటూ వార్తలు వస్తున్న వేళ తాజాగా ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. ఓ నౌకపై పెర్రీతో ట్రూడో విహరిస్తున్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చొక్కా లేకుండా ఉన్న ట్రూడో.. స్విమ్‌సూట్‌లో ఉన్న పెర్రీని కిస్ చేస్తున్నట్లు అందులో కనిపించింది.ఈ ఏడాది జులైలో ట్రూడో-పెర్రీలు మాంట్రియాల్‌లోని ఓ రెస్టరంట్‌లో తొలిసారి కనిపించారు. ఆ సాయంత్రం దాదాపు రెండు గంటల పాటు గడపడం మీడియా దృష్టిని ఆకర్షించింది. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ట్రూడో-కేటీలు దీనిపై ఇప్పటి వరకు స్పందించలేదు. ఈ క్రమంలోనే కాలిఫోర్నియాలోని శాంటా బార్బరా తీరంలో ఓ ఖరీదైన నౌకపై ఇటీవల విహరించినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అత్యంత సన్నిహితంగా ఉన్న ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. దాదాపు దశాబ్దం పాటు కెనడా ప్రధానిగా ఉన్న ట్రూడో ఈ ఏడాది జనవరిలో తన పదవికి రాజీనామా చేశారు. అంతకుముందు 18 ఏళ్ల వివాహ బంధానికి ముగింపు పలికిన ఆయన.. భార్య సోఫీ గ్రెగొరీతో 2023 ఆగస్టులో విడిపోయారు. వీరికి ముగ్గురు పిల్లలు. ఇక 13 సార్లు గ్రామీ అవార్డుకు నామినేట్ అయిన కాలిఫోర్నియాకు చెందిన పాప్‌స్టార్ కేటీ పెర్రీ వ్యక్తిగత జీవితం కూడా ఇటీవల వార్తల్లో నిలిచింది. నటుడు ఓర్లాండో బూమ్‌తో ఏడేళ్లుగా కలిసి ఉన్న ఆమె.. ఈ ఏడాది జూన్‌లో విడిపోయింది. 2020లో వీరికి ఓ అమ్మాయి జన్మించింది.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం

13.10.2025


## ఎల్కతుర్తి ఆర్టిఐ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్‌కు జాతీయ స్థాయిలో గౌరవం ఆర్టిఐ జాతీయ అధ్యక్షుల చేతుల మీదుగా ఘన సన్మానం

**ఎల్కతుర్తి, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 12:**



హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ఆర్టిఐ అధ్యక్షుడు ఎర్రోళ్ల సతీష్ కుమార్ ఘనంగా సన్మానించబడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ప్రజలకు లేదా ప్రభుత్వ అధికారులకు ఎవరికి అయినా అన్యాయం జరిగినప్పుడు, ఆ విషయంపై సమాచారం తెలుసుకోవడానికి సమాచార హక్కు చట్టం అత్యంత శక్తివంతమైన సాధనం. ఈ చట్టం ద్వారా న్యాయం సాధించుకోవచ్చు" అని అన్నారు మండల స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని, వారికి ఆర్టిఐ చట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నందుకు గుర్తింపుగా, ఆర్టిఐ వ్యవస్థాపక అధ్యక్షుడు చంటి ముదిరాజ్ చేతుల మీదుగా సతీష్ కుమార్‌కు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్టిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నబోయిన మధుకర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ యాదవ్, రాష్ట్ర స్థాయి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 2028 అసెంబ్లీ ఎన్నికల్లో సెటిలర్లు ఎటు వైపో చెప్పేజూబ్లీహిల్స్ ఎన్నిక?

**రాష్ట్రమంతాకాంగ్రెస్ పార్టీకి ఓటేసినా భాగ్యనగరంలో బీఆర్ఎస్ హవా!**

**బీఆర్ఎస్ సెంటిమెంట్ ను రెచ్చగొట్టి ఇబ్బందులకు గురిచేస్తారనే ఉద్దేశం?**

**చంద్రబాబుశిష్యుడు రేవంత్ సీఎంగా రావటంతో ఆటంకాలులేనిపరిస్థితి?**

**చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**





2028లో తెలంగాణ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో ఉన్న సెటిలర్లు ఎటువైపు మొగ్గు చూపుతారనే విషయాన్ని నవంబరు 11 వ తేదీన జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చెప్పేస్తుంది.రాష్ట్రమంతాకాంగ్రెస్ పార్టీకి ఓటేసినా భాగ్యనగరంలో బీఆర్ఎస్ హవా! 14వ తేదీన ఫలితాలు వస్తాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీవైపు ఓటర్లు మొగ్గు చూపినప్పటికీ హైదరాబాద్ నగరం లోని ఓటర్లు మాత్రం భారత రాష్ట్ర సమితివైపు ఎక్కువగా మొగ్గు చూపారు. అందులో ప్రధానంగా సెటిలర్లంతా బీఆర్ఎస్ కు ఓటేశారు.

బీఆర్ఎస్ సెంటిమెంట్ ను రెచ్చగొట్టి ఇబ్బందులకు గురిచేస్తారనే ఉద్దేశం?దీనికి అనేకకారణాలున్నాయి.వారిని వ్యాపారాలు చేసుకోనివ్వమని బెదిరించడం,ఆర్థికంగాఇబ్బందులకు గురిచేస్తామని ఆ పార్టీ నేతలు బెదిరించడం తదితర పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో అనవసరంగా సెంటిమెంట్ ను రెచ్చగొట్టి తమను ఇబ్బందులకు గురిచేస్తారనే ఉద్దేశంతో సెటిలర్లలో 80 శాతంఓట్లుబీఆర్ఎస్ కే పడ్డాయి.చంద్రబాబుశిష్యుడు రేవంత్ సీఎంగా రావటంతో ఆటంకాలులేనిపరిస్థితి? తర్వాత కాంగ్రెస్ గెలవడం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో వీరంతా సంతోషంగా ఉన్నారు. మరోవైపు ఏపీలో చంద్రబాబు అధికారంలోకి రావడం, కేంద్రంలో ఎన్డీయేకు టీడీపీ మద్దతు కీలకం కావడం, చంద్రబాబు ప్రియ శిష్యుడు రేవంత్ సీఎంగా ఉండటంతో వీరంతా ఎటువంటి ఆటంకాలు ఎదుర్కొనకుండా జీవనాన్ని కొనసాగిస్తున్నారు.ఐతే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వీరంతా కాంగ్రెస్ కు ఓటేస్తారనే అంచనాలున్నాయి.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుందిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి పరిధిలోని వినాయకనగర్ వాసులు మోహమ్మద్ నబి రసూల్ అన్సారీ గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 100,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 100000/- ( ఒక లక్షల రూపాయలు ) సి ఎం ఆర్ ఎఫ్ -ఎల్ ఓసి మంజూరి పత్రాలను ఎండీ నబి రసూల్ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ,సిద్దనోల సంజీవ రెడ్డి,అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి,దుడ్డు రాహుల్,సలీమ్ తదితరులు పాల్గొన్నారు



# పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రజా పాలన

**గత 21 నెలల్లో 12 కోట్ల 47 లక్షతో అభివృద్ధి పనులు చేపట్టాం**

**ఎదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 12:**





పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీలోని చిన్న వెంకటగిరి ప్రాంతంలో ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వరకు ప్రతిపాదించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వయా ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 వరకు బీటీ రోడ్డును కోటి 71 లక్షలతో శంకుస్థాపన చేసుకున్నామని, ప్రజా దీవెనలతో ఏర్పడ్డ ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కోటి 53 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, 2 కోట్ల 65 లక్షల రూపాయలతో మినీ స్టేడియం నిర్మిస్తున్నామని, మంచి నీటి సరఫరా కోసం సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. వెంకటగిరి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా జంగాల కాలనీ వరకు కోటి 32 లక్షలతో, ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా కోట నారాయణపురం ఇందిరమ్మ కాలనీ వరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలతో, వెంకటగిరి ఎస్సీ, బిసి కాలనీ నుండి గుదిమల్ల వరకు 2 కోట్ల 4 లక్షలతో మంజూరు చేసామని, వీటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. 21 నెలల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 12 కోట్ల 47 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేస్తూ భారీగా అప్పులు చేసినప్పటికీ, సాకులు చెప్పకుండా ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు సౌకర్యం, ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, నిరుపేదలకు నూతనంగా 17 లక్షల రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం లోని 25 లక్షల పైగా రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేలు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లు జమ చేశామని, పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, పిల్లలకు కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. గడిచిన ప్రభుత్వ హయాంలో రెండు పడక గదుల ఇండ్ల పేరిట ప్రజల చిరకాల కోరికను విస్మరించారని అన్నారు. మన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని , ఏదులాపురంలో మొదటి విడతలో 80 ఇందిరమ్మ ఇండ్లు అందించామని అన్నారు. అర్హులైన పేదలందరికీ మరో మూడు విడతలలో రాజకీయాలకతీతంగా సొంత ఇండ్లు ఉండే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసి పేదలకు అందించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కోటి 71 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, దీని వల్ల ఇందిరమ్మ కాలనీలోని వందలాది కుటుంబాలకు ఖమ్మం కోదాడ రోడ్డు కనెక్టివిటీ వస్తుందని అన్నారు. మంత్రి సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీలో అదనపు నిధులు మంజూరు చేసుకుంటూ కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో అదనపు సౌకర్యాలైన డ్రైయిన్, త్రాగునీరు, అంతర్గత రోడ్ల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమ అనంతరం అక్కడే గతంలో చేపట్టి, నిర్మాణం పూర్తి కాని ఇందిరమ్మ ఇళ్ళని మంత్రి, కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఇంకనూ కావాల్సిన నిర్మాణ పనులు పూర్తిచేసి, పేదలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట రచనలు సామాజిక మార్పు కలిగిస్తాయి

**కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచనలు సామాజికంగా మార్పు కలిగించే విధంగా వున్నాయని కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ తెలిపారు. మిత్ర మండలి అధ్వర్యంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచించిన "పుంజు తోక" సంపుటి అవిష్కరణ సభను ఆదివారం హన్మకొండలోని వాగ్దేవి కళాశాలలో సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ ముఖ్య అతిధిగా పాల్గోన్న ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వల చేసారు. అనంతరం అంపశ్య నవీన్ చేతుల మీదుగా కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి రచించిన "పుంజు తోక" సంపుటిని అవిష్కరించారు. ఈ సందర్బంగా అచార్య బన్న అయిలయ్య, నాగిళ్ళ రామశాస్త్రి, వి.ఆర్ విద్యార్థి పుంజు తోక సంపుటిలోని కవితలపై వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధి అంపశయ్య నవీన్ మాట్లాడుతూ కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి రచించిన "పుంజు తోక" సంపుటిలోని సామాజిక స్పూర్తి కలిగించే రీతిలో కవితలు వున్నాయని. కొత్తకోట కవితలు అభ్యుదయ రచనలుగా వున్నాయి కావున శ్రీనివాస్ రెడ్డి ని అభ్యుద కవిగా భావిస్తున్నానని. సుధీర్ఘ కాలం పోలీస్ శాఖలో తాను పనిచేసిన తన గురించి ఈ సంపుటిలో ప్రస్తావించకపోవడం గమనార్హమని. ముఖ్యంగా ఈ సంపుటి పూర్తిగా నవరసాలతో కూడిన వుందని, పోలీసులను కూడా చులకనగా చూడవద్దని, వారుసైతం ప్రాణత్యాగాలు చేస్తూ దేశ సేవ చేస్తున్నవారే అంటూ సంపుటిలో కొత్తకోట చక్కగా వివరించడం జరిగిందని. సమాజాన్ని పరిశీలించి,సమాజంలో జరుగుతున్నటువంటి మానవనీయమైన సంఘటనలపై చలించి స్పందించే మనస్సు వున్నవారు, తన భావాలను అక్షర రూపంలో రూపంలోకి మార్చగలిగిన వారే కవితలు, నవలలు వ్రాయగలరని, రాబోవు రోజుల్లో కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి ద్వారా మరిన్ని అభ్యుదయ రచనలు రావాలని అంపశయ్య కోరారు. విశ్రాంత ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నాకు ప్రత్యేక అనుభూతులను మిగిల్చింది, నేను ఇక్కడ ట్రైనింగ్ ఏఎస్పీగా పనిచేయడంతో పాటు, ఇదే జిల్లా ఏస్పీగా పనిచేసే భాగ్యం తనకు కలిగిందని. విద్యార్థి దశ నుండి కవితలు రాయడం అలవాటని, నేను వ్రాసిన కొన్ని అనాడే ప్రచురితం అయ్యాయని, పోలీస్ అధికారి అయ్యాక నా అనుభవాలను కేవలం నావరకు మాత్రమే పుస్తకంలో వ్రాసుకునేవాడినని ఈ పుస్తకం రాయడంలో ఎంతో మంది శ్రీశ్రీ,చలం, కాళోజీ లాంటి కవులతో పాటు సినీ దర్శకులు సత్యజిత్‌రే, నర్సింగరావు లాంటి నాకు స్పూర్తి నిచ్చారాని, ముఖ్యంగా సాహిత్యమనేది సంస్కరం అందించడం మానవ విలువలను కాపాడుతుందని కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.చివరగా ఈ కార్యక్రమములో వరంగల్ సాహిత్యవేత్త మల్యాల మనోహర్ రావు కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డితో వున్న పరిచయాన్ని తెలియజేస్తూ ముగింపు ప్రసంగాన్ని చేసారు. ఈ కార్యక్రమములో ట్రై సిటికి చెందిన సాహిత్యవేత్తలతో పాటు, పోలీస్ అధికారులు, ఉద్యోగులు, పాల్గోన్నారు.



## ఆపదలో ఆటో డ్రైవర్ కు లతీఫ్ చేయూత

**వైరా, నీలగిరి వార్త అక్టోబర్ 12:**




ఆపదలో తన తోటి ఆటో డ్రైవర్ ఉండటంతో స్పందించిన సోషల్ వర్కర్ ఆటో డ్రైవర్ లతీఫ్ అతని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థికంగా కొంత చేయూతనిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు మండల పరిధిలోని నారపనేని పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మొగునూరి రాజు గత పది రోజుల క్రితం పొలం దగ్గరకు వెళ్లి తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా స్పృహ తప్పి కింద పడిపోయాడు గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మం హాస్పిటల్ కి తీసుకువెళ్లి పరీక్షలు చేయించి మెదడులో రక్తం గడ్డకట్టి ఆపరేషన్ చేశారు విషయం తెలుసుకున్న సోషల్ వర్కర్ లతీఫ్ ఆదివారం హాస్పటల్ నుండి ఇంటికి వచ్చిన ఆటో డ్రైవర్ మొగునూరి రాజును తోటి డ్రైవర్లతో కలిసి రాజు ఇంటికి వెళ్లి పరామర్శించి 1000. రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భముగా ఆయన వెంట తోటి ఆటో డ్రైవర్లు . రాంబాబు. జై కృష్ణ. నారపోగు శ్రీధర్, శోభన్ బాబు. తదితరులు పాల్గొన్నారు .

# నోరూరించే రుచులు జెబి రెస్టారెంట్

- నాణ్యమైన రుచికరమైన భోజనం
- తాజతాజాగా భోజన ప్రియులకు వంటకాలు
- వ్యవస్థాపకులు దామోదర్ ముదిరాజ్, సురేందర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

: భోజన ప్రియులకు నోరూరించే తాజతాజా వంటకాలు జెబి రెస్టారెంట్ లో అందుబాటులో ఉన్నాయని హెూటల్ వ్యవస్థాపకులు దామోదర్ ముదిరాజ్ సురేందర్ అన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేడి వేడి వివిధ రకాల వంటకాలను సిద్ధం చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల ఎన్నేపల్లిలోని కలెక్టరేట్ సమీప మార్గంలో జె బి రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ జేబీ రెస్టారెంట్లో రుచికరమైన నాణ్యమైన తాజా తాజా వివిధ రకాల వంటలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉద్యోగస్తులకు విద్యార్థులకు కార్మికులకు ఇంట్లో టిఫిన్, భోజనం చేయలేదని బాధను మర్చిపోండని వారు ధీమా వ్యక్తం చేశారు. ఎందుకంటే అన్ని రకాల టిఫిన్ తో పాటు రుచికరమైన భోజనాన్ని జేబీ రెస్టారెంట్లో సిద్ధంగా ఉన్నాయని వారు వెల్లడించారు. నోరూరించే రుచికరమైన మాంసం వంటలను మాంసం ప్రియులకు తాజాగా వేడిగా అందించనున్నామని తెలిపారు. శాఖాహారులకు ఆకుకూరలతో పాటు పప్పు దినుసులు వివిధ వివిధ రకాల కూరగాయలతో రుచికరమైన వంటలను వండించి వడ్డిస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హయత్ నగర్ లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

హాజరై పూజలు నిర్వహించిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి,,ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్12):**

హయత్ నగర్ గ్రామంలో దసరా గుడి ప్రాంగణంలో జరుగుతున్న బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి హజరైయ్యారు. వేద పండితుల మంత్రోచ్చారణతో ప్రతిష్టించిన బొడ్రాయి వద్ద స్థానిక కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి, తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరు కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా కలిసి బొడ్రాయి పండుగ నిర్వహిస్తున్నారన్నారు. ఊరంతా బాగుండాలని మంచి ఆలోచన తో ఈ ఉత్సవాన్ని జరుగుతుందని అన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,సాగర్ రెడ్డి సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,మల్లీశ్వరి రెడ్డి,జక్కిడి రఘువీర్ రెడ్డి,స్కైలాబ్,పారంద రమేష్,సాయిచంటి మరియు బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి విద్యార్థినికి మాజీ సర్పంచ్ శ్రీశైలంచేయూత

**గట్టుప్పల్ నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 12:**

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టినభీమనపల్లి కావ్య చదువులో ప్రతిభ కనబరుస్తూ డాక్టర్ కావాలని తన లక్ష్యంతో ఇటీవల నిర్వహించిన నీట్ లో 393 ర్యాంక్ తో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈనెల 13 లోగా కాలోజి నారాయణరావు హెల్త్ సెంటర్లో చేరాల్సి ఉంది. అయితే కావ్య లక్ష్యానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారడంతో ఆమె దిక్కుతోచని స్థితిలో ఉంది. గ్రామస్తులు యువతతో ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తెరటుపల్లి తాజా మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సేవా భావాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని ఉన్నత చదువులకు అండగా ఉండాలని ఉద్దేశంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ పెద్దలతో కలిసి విద్యార్థిని కుటుంబ సభ్యులకు శ్రీశైలం తన సొంత డబ్బులు ఒక లక్ష రూపాయలను అందజేశారు. భవిష్యత్తులో తన సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. మాజీ సర్పంచ్ శ్రీశైలం కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం, చనమల్ల వెంకటరమణారెడ్డి, రావుల పర్వతాలు, చాపల మారయ్య తదితరులు ఉన్నారు.



# పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కల పల్స్ పోలియో

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో విజయవంతం గా పల్స్ పోలియో

పల్స్ పోలియో ను ప్రారంభించినపలువురు ప్రజా ప్రతినిధులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )**

**కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "పల్స్ పోలియో" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో తల్లిదండ్రులు విధిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంనగర్ ఏ లో......రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ ఏ లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవాబ్, సింగారం మల్లేష్ ,జగదీష్, రమణ, మల్లారెడ్డి ,సతీష్, శ్రీనివాస్ ,సిద్ధులు, లక్ష్మీ, సత్తెమ్మ మరియు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో....పల్స్ పోరియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియోను ప్రారంభించారు. నిండు జీవితానికి..రెండు చుక్కలు...నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి....కుత్బుల్లాపూర్ నియోజకవార్గం 125డివిజన్ గాజులరామారం పరిధిలోని ఖైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీ లో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై పిల్లలకు అందిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ తల్లితండ్రులందరు బాధ్యతగా తీసుకుని





ఐదు ఏళ్ల వయస్సు లోపు ఉన్న పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో వ్యాధికి టీకా తప్ప మరోక పరిష్కరం లేదు కాబట్టి పిల్లల ఆరోగ్యం విషయంలో అశ్రద్ద వహించకుండా తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి ,బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,యాదగిరి ,శామీర్ షఫీ ,శ్రీనివాస్,ఫారీన్ ఖాన్ పాల్గొన్నారు.

# జూబ్లీ వ్యాలీ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ

- రమణీయమైన ప్రకృతిలో వెలసిన వెంచర్
- సామాన్యులకు సైతం అందుబాటులో ప్లాట్లు
- సువిశాల రోడ్లు మౌలిక వసతులతో పాటు ప్రకృతి శోభితం

వెంచర్ డైరెక్టర్లు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ప్రదీప

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సామాన్యులకు సైతం సరసమైన ధరలకు అందుబాటులో ప్లాట్లు ఉన్నాయని జూబ్లీ వ్యాలీ వెంచర్ డైరెక్టర్లు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ప్రదీప్ అన్నారు. రమణీయమైన ప్రకృతి వాతావరణంలో వెలసిన జూబ్లీ వ్యాలీ వెంచర్ సామాన్యులను కూడా ఆకట్టుకుంటుందని వారు స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల సూర్య ప్రకాష్ టౌన్షిప్ సమీపంలో జూబ్లీ వ్యాలీ వెంచర్ బ్రోచర్ను ఆవిష్కరించారు. 100% వాస్తు తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ విద్యుత్ సరఫరా 24 గంటల నీటి సరఫరా చిన్నారులకు ప్రీతిపాత్రమైన పార్క్ అవెన్యూ ప్లాంటేషన్ వెంచర్ చుట్టూ ప్రహరీ గోడ ఇంకుడు గుంతలు తదితర సౌకర్యాలతో ప్రతి ప్లాటు అందుబాటులో కలదని వారు తెలిపారు.



ఆర్థిక వనరులకు అనుకూలమైన ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని వారు చెప్పారు. ఇంజనీరింగ్ మెడికల్ అండ్ డెంటల్ కాలెజెస్ జూబ్లీ వ్యాలీ వెంచర్కు దగ్గరగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి శ్రీనివాస్. షాహదుల్ రహమాన్ పవన్ కుమార్ హబీబుద్దీన్ అలీ జగన్ గౌడ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరంతా బాగుండాలని మంచి ఆలోచనతో నిర్వహించేదే బొడ్రాయి పండుగ : మధుయాష్కీగౌడ్

- హయత్ నగర్ లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు
- హాజరై పూజలు నిర్వహించిన మధుయాష్కీగౌడ్

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్12):**

హయత్ నగర్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్చరణతో ప్రతిష్టించిన బొడ్రాయి వద్ద రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. తాను పుట్టి పెరిగిన హయత్ నగర్ గ్రామంలో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా కలిసి బొడ్రాయి పండుగ నిర్వహిస్తున్నారన్నారు. తమ ఒక్క కుటుంబమే కాకుండా ఊరంతా బాగుండాలని మంచి ఆలోచనతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతే కాకుండా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామ ఆడబిడ్డలను పిలుచుకొని బొడ్రాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ అభినందించారు. అంతే కాకుండా ఉత్సవాలకు ఆర్థికంగా సహకారం అందించిన అందరినీ అభినందించడంతో పాటు అధిక మొత్తంలో ఆర్థిక సహకారం అందించిన వద్దేపల్లి శ్రీశైలం నేతను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ ఆహ్వానం మేరకు వారి నివాసం లో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ , సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి , వద్దేపల్లి శ్రీశైలం , డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్



గౌడ్ , శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , నేలపాటి రామారావు, పన్యాల జయపాల్ రెడ్డి , మెగావాత్ గణేష్ నాయక్, దేవాలయ కమిటీల ధర్మకర్తలు కంచర్ల కవిత , నరేష్ గుప్తా, బండి గారి శ్రీనివాస్, తోకటి కిరణ్, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి , నాయకులు సామ మహేశ్వర్ రెడ్డి , ధనరాజ్ గౌడ్, గణేష్ రెడ్డి , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , భీమిడి రామకృష్ణారెడ్డి , కారుకొండ శివకుమార్, రమాకాంత్ , బొగ్గారాపు వరుణ్, కొల్లూరు శ్రీనాథ్, సాయిదీప్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పల్స్ పోలియో సందర్భం గా ఆదివారం హన్మకొండ లోని మెటర్నిటీ హాస్పిటల్ లో 0– 5 సం.చిన్నారులకు స్థానిక వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బల్దియా కమిషనర్



చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి పోలియో చుక్కలు వేసిన నగర మేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమం లోడి ఏం %ఽ% హెచ్ ఓ అప్పయ్య రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బార్వాది నరేందర్ రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరైన రాష్ట్ర కార్మిక విభాగం స్టేట్ సెక్రెటరీ విజయకుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



ఎక్ మామిడి గ్రామంలో బి ఆర్ ఎస్ మండల్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగం స్టేట్ సెక్రెటర్ విజయ్ , బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ శాంత్ కుమార్, ఎక్మామిడి పిఎసిఎస్ చైర్మన్ పాపిరెడ్డి ,ఎక్మామిడి మాజీ ఎంపీటీసీ నవపేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రాజు, బి సి సెల్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షులు శేఖర్,సోషల్ మీడియా కన్వీనర్ వినోద్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కొలమానం నేటి సీసీ రోడ్ల ప్రారంభోత్సవం

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ షిర్డీ హిల్స్ లో 90.00 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 –గాజుల రామారం డివిజన్ షిర్డీ హిల్స్ లో 90.00 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రజాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరిచామని అన్నారు. గత రెండేళ్ల కాలంలో గాజుల రామారం సర్కిల్ పరిధిలోని అన్నీ బస్తీలలో దాదాపు 25 కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, షిర్డీ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య బాబు, కోశాధికారి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు బ్రహ్మ రెడ్డి, సలహాదారులు మధుసూదన్, యశస్వి, సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు శివ, రాజేష్ సిరిపల్లి, రవి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సాయిబాబా, సుంకరి చందు, రాములు గౌడ్, మోసిన్, ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# యోగ తో ఆరోగ్యం, ఆనందం

## - విజయవంతంగా కొనసాగిన 5 కే ఎం రన్

**తాండూరు, అక్టోబర్ 12 నీలగిరి వార్త:**





యోగ తో ఆరోగ్యంతో పాటు, ఆనందం కలుగుతుందని పతాంజలి యోగ గురువు తాండూరు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ తెలిపారు. ఆదివారం పతాంజలి యోగ అధ్యర్యంలో అంతారం వై జెంక్షన్ నుండి హిందూర్ వరకు 5 కే ఎం రన్ కొనసాగింది. 5 కే ఎం రన్ లో 40 మందికి పైగా యూవకులు, అధికారులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు ఉత్సహంగా పాల్గొన్నారు. ప్రతి రోజు యోగ తో పాటు వాకింగ్, జాకింగ్, రనింగ్ చేయడం ఎంతో ఆరోగ్యం అని గురూజీ ప్రవీణ్ తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో ఉండాలంటే యోగ తప్పనిసరిగా చేయాలన్నారు. యోగ వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు మనస్సు ప్రశాంతత ఉంటుందన్నారు. మన వద్ద ఎంత డబ్బు ఉన్నప్పటికీ ఆరోగ్యం బాగా లేకపోతె జీవితం వృధా అన్నారు. వ్యాయామం, ప్రాణయం తో ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు నిత్యం కొంత సమయం కేటాయించి యోగ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ సభ్యులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, ఉద్యోగులు, యూవకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో జవాబుదారీ రాజకీయాలు

## - పాలకులు ఎవరైనా గద్దె ఎక్కేవరకు ఒక మాట గద్దె ఎక్కిన తర్వాత మరొక మాట

## - రాబోయే రోజులలో గట్టి తరాలు, ప్రతి విషయానికి లెక్కలు, పారదర్శకతకు పెద్ద పీఠ

**నీలగిరి వార్త అక్టోబర్ 12 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్ది గారి రంజిత్ కుమార్**

మనకు బ్రిటీషర్ల నుండి స్వాతంత్రం వచ్చిన స్వాతంత్ర పలాలను మనవారే మనల్ని సంపూర్ణంగా అనుభవించనివ్వడం లేదు కానీ నేటికీ ఈ సంగతి మనలో చాలామందికి తెలియదు.అదే వేరే విషయం అనుకోండి ఈ కారణంగా మనకు స్వాతంత్రం వచ్చిన కూడా మన భారతదేశ ప్రజలకు ఇటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఆనాడు బ్రిటీషర్ల చేతిలో మనము ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడితే నేడు మన వారి చేతిలోనే మనం అనేక ఇబ్బందులు పడుతున్నాం. గతంలో బ్రిటిష్ వాడు పరాయి వాడు కాబట్టి వాడి మీద మనం యుద్ధం చేసి ఆ బ్రిటీషర్లను ఇండియా నుండి ఎలాగోలా తరిమి కొట్టాము.కానీ ఇప్పుడు మనవారే మనల్ని బ్రిటీషర్ల కంటే ఎక్కువగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.అయినా కూడా నేడు వారిని మనము ఏమి చేయలేకపోతున్నాము. ఎందుకంటే మనల్ని ఇప్పుడు ఇబ్బంది పెట్టేవారు మన సొంతవాలే కాబట్టి మన సొంత వాళ్ళ మీద మనం ఎలాంటి స్వాతంత్ర పోరాటాలు కానీ ఎటువంటి యుద్ధాలు గానీ చేయలేము కాబట్టి మన పాలకులకు ధైర్యం బాగా పెరిగిపోయింది.మన రాజకీయ నాయకుల దమన కాండను వీరికన్నా కూడా నాటి బ్రిటీషర్లే చాలా నయం అనే చందనంగా ఉంది.పాలకుల అవినీతిని దమన కాండను ప్రశ్నించే గొంతుకలను అమానుషంగా చంపేస్తున్నారు.నేటి రోజులలో మన పాలకులు ఎవరైనా కూడా గద్దె ఎక్కేవరకు ఒక మాట గద్దె ఎక్కిన తర్వాత మరొక మాట మాట్లాడుతున్నారు. పరిపాలనలో కూడా వారు చేస్తే సంసారం ఇతరులు చేస్తే వ్యభిచారం కింద చెబుతున్నారు. పాలకుల స్వార్ధం కుట్ర పూరిత రాజకీయాల వలన నేడు మనం అనేక ఇబ్బందులు పడుతున్నాము ఈ పాలకులు అందరూ కూడా ఎంతవరకు వారు బాగుండాలి వారి బొక్కసాలు నిండాలని ఆలోచిస్తున్నారు.ఈ కారణంగానే మనకు స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు అవుతున్న కూడా మన అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది.చాలామందికి ఈ విషయం తెలియక కూడా ఎంత బాధ అయినా భరిస్తున్నాము కానీ పిల్లి మెడలో తాడు ఎవరు కడతారు అనే భయం మిన్నకుండి పోతున్నారు.ఈ కారణంగానే నేటి మన పాలకులు జవాబు దారీతనం లేని రాజకీయాలు చేస్తూ వారి బొక్కసాలు నింపుకుంటున్నారు.కానీ సమీప భవిష్యత్తులో మాత్రం ఆ రాజకీయాలు చెల్లే అవకాశాలు లేవు ప్రస్తుత తరాల వారు అందరూ కూడా విద్యాదికులే కానీ ధైర్యం చేయలేని తరం వారు ప్రస్తుతం ఎక్కువగా ఉన్నారు.రాబోయే రోజులలో గట్టి తరాలు వస్తాయి.ప్రతి విషయానికి కూడా లెక్కలు అడుగుతారు పారదర్శకతకు పెద్ద పీఠ వేస్తారు. అన్యాయాలను,అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లో సహించరు రాజకీయాలలో జవాబుదారీతనం ఉండాలనే వారి సంఖ్య లెక్కలు మిక్కిలిగా పెరుగుతుంది.ఎలక్షన్ సమయంలో కూడా ఆయా పార్టీలు సాధ్యం కానీ పనులనుమెనీ ఫెస్టోలలో పెడితే ఎవరు ఊరుకోరు రాజకీయ నాయకుల పనితీరు నచ్చకపోతే వెంటనే రీకాల్ చేస్తారు.ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఇప్పటిలాగా ఉండవు.ప్రతి ప్రభుత్వ అధికారి కూడా తాము చేసిన



పనికి సమాధానం చెప్పాల్సిన పరిస్థితులు వస్తాయి.అని ప్రభుత్వ కార్యాలయాలను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడం జరుగుతుంది. ఇంకా ఇలాంటి మార్పు చేర్పులు సమీప భవిష్యత్తులో ఎన్నో వస్తాయి భూములు ఇతర ఆస్తుల విషయంలో కూడా తప్పకుండా ప్రక్షాళన జరుగుతుంది.పేదలు ఎప్పటికీ పేదలుగానే ఉండిపోరు.ఎప్పుడైతే మన పాలకులు ప్రక్షాళన అవుతారో ఆటోమెటిగ్గా అన్ని విషయాలు వాటికవే చక్కబడతాయి.మన దేశ ప్రజలు ఎన్ని జరిగిన మన వారు ఎందుకు సహిస్తున్నారు అంటే మన వారిలో మంచితనం ఇంకా మిగిలి ఉంది కాబట్టే...

# చదువుల తల్లికి చేయూత

## - తాజా మాజీ సర్పంచ్ శ్రీశైలం అండ

**నీలగిరి వార్త గట్టుప్పల**

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల మండలం లోని వెల్మకన్నె గ్రామానికి చెందిన బీమనగాని యాదయ్య కూతురు కావ్య నీట్ పరీక్షలో 393 వ ర్యాంకు సంపాదించింది. కానీ పేదరికము కారణముగా డాక్టర్ కోర్స్ చదువలేకపోతుంది, ఈ విషయం తెలుసుకున్న తెరట్పల్లి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు వీరమళ్ళ శ్రీశైలం, మునుగోడు %మీూా% కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆదర్శముగా తీసుకొని కావ్య కు %వీదీదీూ% చదవటానికి తన వంతు గా లక్ష రూపాయలు ఆర్థిక సహాయము చేసీ పలువురికి ఆదర్శంగా నిలిచారు . .ఈ సందర్భంగా కావ్య తల్లి దండ్రులు శ్రీశైలానికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కానికి కృషి

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ స్టేట్ రోలర్ స్కేటింగ్ వారు నిన్న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలో విజేతగా నిలిచిన మల్లంపేట్ కె.వి.ఆర్ వ్యాలీ నివాసులు జొన్నల తన్విష్ తేజ్ (%ం/శీ%. నరేష్) వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారినీ అభినందించారు, క్రీడా పోటీల్లో రాణించాలని తెలియజేశారు.అనంతరం ఇటీవల విజయవాడలో బోధిధర్మ వారు నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచిన బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ నివాసులు కొర్ర రాము గారు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారినీ అభినందించారు, క్రీడా పోటీల్లో రాణించాలని తెలియజేశారు..



# వెంగళరావు నగర్ (జూబ్లీహిల్స్) ఇంచార్జిగా మెతుకు ఆనంద్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఈరోజు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు , మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కార్పొరేటర్ దేదీప్య తో కలిసి సమావేశమైన వెంగళరావు నగర్ ఇంచార్జి, వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ . సమావేశంలో భాగంగా బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్ గెలుపు కోసం అవసమైన అనేక అంశాలను చర్చించారు.

# విద్యుత్ షాక్ కు గురై మృతిచెందిన బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేత

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

గత రెండు సంవత్సరాల (2023) క్రితం జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప లో నివాసం ఉండే వడ్డే చంద్రశేఖర్ తండ్రి వడ్డే నర్సింహులు రాజీవ్ గృహకల్పలో కరెంట్ పనిచేస్తుకుంటుండగా ఇనుప నిచ్చెనకు 11 కె.వి లైన్ తగిలి కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతిచెందారు. ఈ విషయం స్థానిక నాయకులు వేమా రెడ్డి, ఈ.వెంకటేష్, మహంకాళిల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పిస్తూ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన 5.00 లక్షల రూపాయల నష్ట పరిహార చెక్కును ఈరోజు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సాయిబాబా, సుంకరి చందు, రాములు గౌడ్, మోసిన్, ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

## - గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ):**

హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత అని బీజేపీ రాష్ట్ర నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని మల్లా రెడ్డి నగర్ లో మల్లారెడ్డి నగర్ హిందూవాహిని ఓం ఝండా 10వ వార్షికోత్సవం కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.భక్తి, దేశభక్తి, ధర్మస్ఫూర్తులతో మల్లారెడ్డి నగర్ హిందూవాహిని ఆధ్వర్యంలో ఓం ఝండా 10వ వార్షికోత్సవ మహోత్సవం ను ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.హిందూ ధర్మాన్ని పరిరక్షించడం లో ప్రతి ఒక్కరు కంకణ భద్దులై పనిచేయాలన్నారు.హిందూవాహిని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల రాజు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, గొప్పదనం ను మన పిల్లలకు వారసత్వంగా అలవాటు చేసినప్పుడే గొప్ప దేశ భక్తులను మనం తయారు చేయగలుగుతమని అయన అన్నారు.

### ఆకట్టుకున్న చిన్నారుల నృత్యప్రదర్శన

ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారులు చేసిన నృత్యప్రదర్శన అందరిని ఆకర్శించింది. దేశభక్తిని పెంపొందించే విధంగా చేసిన నృత్యప్రదర్శన కార్యక్రమం లో మైలురాయు నిలిచింది. వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో గాజులరామారం మాజీ సర్పంచ్ పడిగి శంకర్ రెడ్డి,నిర్వాహక బృందం సభ్యులు మల్లారెడ్డి నగర్ హిందూవాహిని అధ్యక్షులుఎన్. ఓంకార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చింత శివరాజ్, జాయింట్ సెక్రటరీ కృష్ణ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుబ్బిరం రెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షులు:డి. శ్రీనివాసరావు, కె. బాలరాజు, కాలనీ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, తెలంగాణ సాయి, సందీప్,శ్రీకాంత్, శివారెడ్డి, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగమైన మీడియా మిత్రులకు పోలీస్ సిబ్బంది, కూచిపూడి కళాకారులు, మరియు కాలనీ సభ్యులందరికీ కమిటీ సభ్యులు ధన్యవాదాలుతెలిపారు.







# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్ టు కు రామిరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్సారెస్పీ ప్రాజెక్టుగా నామకరణం చేస్తాం - తుంగతుర్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్- 2 కు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ గా నామకరణం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం అయన సూర్యాపేట జిల్లా ,తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు హాజరై దివంగత నేతకు ఘనంగా నివాళు లర్పించారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దివంగత రామిరెడ్డి దామోదర్ రెడ్డి శాసనసభ్యులుగా, మంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలు, త్యాగాలు మర్చిపోలేనివని అన్నారు. ఎస్సారెస్పీ జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీసుకువచ్చి ఫ్లోరైడ్ భూతాన్ని తరమడంలో దామోదర్ రెడ్డి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ పేస్ -2 ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి (ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి ) 2 గా నామకరణం చేస్తామని ఇదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవోను ఇస్తామని చెప్పారు .అంతేకాక ఎస్ ఆర్ ఎస్ పి లో పూడికతీత కాలువల లైనింగ్ పనులను చేపడతామన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి ,పలువురు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, తదితరులు మాట్లాడారు. మాజీ మంత్రి జానారెడ్డి, ఎం ఎల్ సి శంకర్ నాయక్,తుంగతుర్తి ఎం ఎల్ ఏ మందుల సామేల్, ఎం ఎల్ సి అద్దంకి దయాకర్, కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనమనేని సాంబశివరావు,ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం,సత్తుపల్లి ఎం ఎల్ ఏ రాగమయి,తదితరులు మాట్లాడారు.డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్, కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి,టూరిజం





కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిలువేరు కాశీనాథ్ కు శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్గా నియామకం చేయడం పట్ల ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మాజీ సర్పంచ్ పద్మశాలి నిత్య అన్నదానాల మార్గదర్శకులు చిలువేరి కాశీనాథ్ కు ఇటీవల శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియామకం చేయడం పట్ల దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల1969 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆయనను ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ సభ్యుడిగా ఎన్నిక కావడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అని తెలిపారు. మా దేవరకొండ వాసి అంచలంచలుగా మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలూ నాయక్ రామావత్ , ఎస్. రామో చౌహాన్ ,పగిడిమర్రి రఘురాములు, గాజుల రాజేష్, ఇల్లందుల శ్రవణ్ కుమార్ , బి. వెంకటయ్య పాషా, ముసిని అంజన్ , శిరం దాసు కృష్ణయ్య, శ్రీనివాసులు , చిలువేరు శ్రీనివాసులు, బండారు కొండయ్య, బండారు అశోక్,తదితరులు పాల్గొన్నారు.



## క్రెడాయి కన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని వేణుమాధవ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కుడాచైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి ఈ సందర్భం గా రక్త దాతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఏ సి పి ప్రశాంత్ రెడ్డి క్రెడాయి వరంగల్ అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి జనరల్ సెక్రటరీ శాఖమూరి అమర్ ఎలక్టెడ్ ప్రెసిడెంట్ కంది శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి రవికాంత్ రెడ్డి ట్రెసరర్ వరుణ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ విధిగా పోలియో చుక్కలు వేయించాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.
ఆదివారం రోజున రంగసాయిపేటలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం వలన వారికి భవిష్యత్తులో పోలియో రాకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. రమ్య, సి. ఓ. ఏలుగు సుజాత, ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం లోని మునగాల కొండల్ రావు డిగ్రీ కళాశాల 1994 -1997 బికాం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. 28 సంవత్సరాల క్రితం కళాశాలలో బీకాం చదివిన దాదాపు 40 మంది విద్యార్థిని, విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. చదివిన కళాశాల తరగతి గదిలోనే ఆనాటి విద్యార్థులు చిన్నపిల్లల్లా మారి ఆనాటి కాలేజీ కబుర్లను చెబుతూ సంతోషంగా గడిపారు. 28 సంవత్సరాల అనంతరం కలిసిన ఆనాటి మిత్రులు కళాశాల చదువులు అయిపోయిన తర్వాత ప్రస్తుతం ఏ రంగంలో స్థిరపడ్డారు, పిల్లలు ఏం చదువులు చదువుతున్నారు లాంటి వ్యక్తిగత విషయాలను కూడా స్నేహితులతో పంచుకున్నారు. కళాశాలను వదిలిన ఎన్ని సంవత్సరాల తర్వాత తిరిగి కళాశాల గదిలో కూర్చుని గడపడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పిన లెక్చరర్లు డాక్టర్ అరుణాచలం, డాక్టర్ నిర్మల్ రెడ్డి, అన్సార్ అలీ, చంద్రుడు, ఆంజనేయులు, ప్రస్తుత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి, ఇతర అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. వారు నేర్పిన క్రమశిక్షణ, విద్యాబుద్ధుల వల్లే తాము ఈనాడు ఉన్నత స్థితిలో ఉన్నామని సగర్వంగా చెప్పారు. తాము చదివిన కళాశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పసుపులేటి శివప్రసాద్, పురుషోత్తం, బిక్కుమల్ల రామకృష్ణ, సాంబశివ, తిరుపతి రెడ్డి, సత్యనారాయణ, పిట్టల శ్రీనివాస్, పాండు, శంకర్, బలరాం, సైదులు, చంద్రకళ, కళావతి, జయమ్మ, తిరుమల, మధుమతి, వరలక్ష్మి, ఫర్హానా, అలివేలు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామీణ వైద్యులు తమ పరిధి మించి వైద్యం చేయరాదు

### సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ మండల అధ్యక్షులు బందనకంటి ద్రోణాచారి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 12**

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం, మిర్యాలగూడ మండల నెలవారి సర్వసభ్య సమావేశం ఆదివారం నాడు సంఘ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ద్రోణాచారి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధి నుంచి వైద్యం చేయరాదని, ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని, అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలోనే వైద్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలొ పాల్గొన్న వైద్యులకు వైద్యురాలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఈసీ మెంబర్ మునీర్ , డివిజన్ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ , కార్యదర్శి రవి నిడమనూరు అధ్యక్షులు ప్రభాకర్ మిర్యాలగూడ మండల కార్యదర్శి మచ్చ లక్ష్మణ్ , మిర్యాలగూడ మండల ట్రెజరర్ మదీహా మునీర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నం రమేష్ బాబు, వేణు , అంజి, గౌస్ పాషా, మస్తాన్, శ్రీను, సిద్ధిక్, ప్రవీణ్,, శ్రీనివాస్ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు






## సుమిత్ర భాయ్ ఆశయాలను సాధించాలి జాన్ వెస్లీ, తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 12**

సుమిత్ర భాయ్ ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్,ఎండి అబ్బాస్ డీజే నరసింహారావులు అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ సంతాప సభ నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమిత్ర మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళ్ళు అర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, కందాల ప్రమీల, వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, పరుశురాములు, అయూబ్ వరలక్ష్మి, రాగిరెడ్డి మంగారెడ్డి, సూర్యాపేట జిల్లా సిపిఎం నాయకులు పారేపల్లి మోహన్ రావు, వెంకట్ రెడ్డి, అనంత ప్రకాష్ అరుణ, గోవర్ధన, ఊర్మిళ, బంధనకంటి ద్రోణాచారి, టిడిపి రాష్ట్ర నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎం సీపీఐయు నాయకులు కాశి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద సత్యం తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులుఆర్ కృష్ణయ్య, ని విమర్శించే అర్హత సిపిఎం నాయకులకు లేదు..

### జాతీయ బీసీ సంక్షేమం సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 12**



మునగాల:బీసీసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,ని విమర్శించే హక్కు సిపిఎం నాయకులకు లేదు అని జాతీయ బీసీ సంక్షేమసంఘం సూర్యాపేట జిల్లాఅధ్యక్షులు పొనుగోటి రంగా విమర్శించారు.ఈసందర్భంగా మునగాలలో మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా పేద వర్గాల కోసం ఆర్ కృష్ణయ్య పోరాడుతున్నారని మడుగు బలహీన వర్గాల విద్యార్థులు అగ్రవర్ణాలలోని పేదలు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తే 2004లో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెడితే ఈనాడు పేద విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లు అవుతున్నారని గుర్తు చేశారు పేద విద్యార్థుల కోసం గురుకులాలు బీసీ హాస్టల్స్ కోసం ఎంతో ఉద్యమించారని అలాగే నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం పోరాటాలు చేశారని కృష్ణయ్య పోరాట పట్టిమ చూసి ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి మంత్రి పదవి ఇస్తామంటే సున్నితంగా తిరస్కరించి బీసీ హక్కుల కోసం పోరాడరని ఆయన ఏనాడు పదవుల కోసం పాకులాడలేదని పార్టీలే జనంలో ఆయనకున్న బలాన్ని చూసి చంద్రబాబు నాయుడు 2014లో టిడిపి ముఖ్యమంత్రి అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని 2018లో మిర్యాలగూడ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ సీటు ఇచ్చారని ప్రధానమంత్రి మోడీ ఆయన పోరాట పట్టిన గుర్తించి మరల రాజ్యసభ పదవి ఇచ్చారని అన్నారు ఆర్ కృష్ణయ్య, ని విమర్శించేముందు సిపిఎం నాయకులు కొంతమంది పెత్తందారులకు గులాంగిరి చేయడానికి ఇలాంటి విమర్శలు చేస్తున్నారని వారుఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్రఏర్పాటుని వ్యతిరేకించిన పార్టీ అని ఇప్పుడు కూడా బీసీలకు మరోసారి అన్యాయం చేయాలని చూస్తున్నారని అన్నారు 2024లో సిపిఎం పార్టీ తరఫున బలహీనవర్గాల అభ్యర్థి మట్టపల్లి సైదులు నిలబడితే సిపిఎం బలంగా ఉన్న గ్రామాలలోనే ఓట్లు రాలేదని అన్నారు ఒక్కసారి సిపిఎం నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఎన్నో సంవత్సరాలుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య గారిని విమర్శించే హక్కు ఒక్కరోజు కూడా బీ.సీ.ల కోసం పోరాటం చేయని ఆనాయకులకు లేదని అలాగే కొంతమంది పెత్తందారులకు ఊడిగం చేయడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో సీఎం తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**నీలగిరి వార్త / తుంగతుర్తి/ అక్టోబర్ 12**

రాంరెడ్డి దామోదర్ రెడ్డి లేని లోటు ఎవరూ తీర్చలేరు.40 ఏళ్లుగా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిన నేత.రాంరెడ్డి స్పూర్తితో ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నేతలు అందరం కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేస్తాం.దామోదర్ రెడ్డి కొడుకుకు అండగా ఉంటాము. రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు లిముఖ్య అతిథులుగా లిసీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి పలు నియోజకవర్గాల శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు పాల్గొన్నారు.అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లు, తగ్గేదేలే అంటున్న కాంగ్రెస్ పార్టీ

రేపు సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం

ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలకు భయపడమన్నమహేశ్ కుమార్ గౌడ్.

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం రేపు సుప్రీంకోర్టుకు వెళ్లనుంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనుంది సర్కార్. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీకి వెళ్లనున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై పట్టుదలతో ఉంది రేవంత్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై తగ్గేదే లేదన్నారు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్. రేపు ఢిల్లీకి వెళ్తామని, సుప్రీంకోర్టు తలుపు తడతామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో ఉన్నామని తెలిపారు. బిల్లులు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయన్నారు.

ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలకు భయపడమన్నమహేశ్ కుమార్ గౌడ్.ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలకు మేము భయపడం. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల విషయంలో మా పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మహేశ్ గౌడ్ చిత్తశుద్ధి ఏంటో ఇదివరకే చూశారు. మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్స్, జీవో కూడా ఇచ్చాం. హైకోర్టు మధ్యంతర స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల విషయంలో మేము వెనక్కి తగ్గడం లేదు. సుప్రీంకోర్టు తలుపు తట్టబోతున్నాం. మా ఇద్దరు మంత్రులు, నేను ఢిల్లీకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉన్నారు. వెంటనే సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాల్సిందేనని సీఎం రేవంత్ సూచించారు. ఈ విషయం లో వెనక్కి తగ్గేది లేదు. ఇతర ఆప్షన్స్ ఏవైనా ఉంటే వాటిని వాడుకుంటాం.బీసీ బిల్లుకి అడుగడుగునా వ్యతిరేకత పెంచుకుని బీజేపీ మాట్లాడుతోంది. బిల్లులు ఎవరి దగ్గర పెండింగ్ లో ఉన్నాయి? గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయి. గవర్నర్ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంది. మరి ఎందుకు బిల్లు పెండింగ్ లో ఉంది అని ఒక్కసారైనా బీజేపీ నాయకులు అడిగారా? కేంద్రంలో మీ పార్టీ ఉంది. మీరు ఆ పార్టీలో సభ్యులుగా ఉన్నారు. ప్రధాని దగ్గరికి వెళ్లి ఎందుకు అడగటం లేదు? ఈ విషయాన్ని బీసీలు గ్రహించలేదని మీరు అనుకుంటున్నారు. ప్రజలు అన్నీ చూస్తున్నారు, అన్నీ ఆలోచిస్తున్నారు.

**మీ చేతిలో ప్రభుత్వం ఉంది. మరి ఎందుకు మోదీని అడగటం లేదు?**




మీ చేతిలో ప్రభుత్వం ఉంది. మీరు ఆ ప్రభుత్వంలో ఉన్నారు. ఎంపీలుగా ఉన్నారు, ఎమ్మెల్యేలుగా ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో మరి ఎందుకు మోదీని అడగటం లేదు? మీ అందరూ తలుచుకుంటే మీతో పాటు మేము కూడా వస్తాం. ఇది ఒకరోజు సమస్య. దీన్ని కావాలని తొక్కిపెట్టారు. బీసీ జనానికి నోటికాడి కూడును తలదన్నుతున్నారు ఈ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు. బీజేపీ ఆడే డ్రామాలో బీఆర్ఎస్ పాత్ర ఉంది. ఇద్దరూ కలిసి దీన్ని అడ్డగిస్తున్నారు" అని నిప్పులు చెరిగారు మహేశ్ కుమార్ గౌడ్.

**జీవో నెంబర్ 9 అమలు బీసీ రిజర్వేషన్ల జీవోపై హై కోర్టు స్టే**

కాగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 అమలుపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. జీవో 9 అమలును నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది కోర్టు. దీంతో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు ఆరంభంలోనే బ్రేక్ పడినట్లైంది. హైకోర్టు ఉత్తర్వుల్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది తెలంగాణ ప్రభుత్వం.

# నూతన వధూవరులు కత్తి మురళి, యామిని, రేమిడాల రాకేష్, సంధ్య,లను ఆశీర్వదించిన అంబేద్కర్ యువజనసంఘం విజయరాఘవపురం సభ్యులు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: అక్టోబర్ 12



మునగాల: మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామానికి చెందిన కత్తి శ్రీను, మన్నెమ్మ గార్ల కుమారుడు కత్తి మురళి, యామిని, రేమిడాల నరసయ్య నాగేంద్రమ్మ గార్ల కుమారుడు రాకేష్, సంధ్య,ల వివాహం శనివారం కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్, పెరిక హాస్టల్ ఫంక్షన్ హాల్ నందు, వివాహ వేడుకలు జరిగాయి, ఈవివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి విజయరాఘవపురం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వధూవరులకు వారి ఫోటోలతో కూడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలను అందజేసి శు భాకాంక్షలుతెలియజేశారు, ఈకార్యక్రమంలో ఎం.ఈ.ఎఫ్.జాతీయప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, బహుజన స్టూడెంటు యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న, ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,బి.ఆర్.ఎస్. పార్టీ మండలఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, అంబేద్కర్ యువజనసంఘం గౌరవ అధ్యక్షులు రేమిడాల లింగయ్య, న్యాయవాది బచ్చులకూరి బి.బి.షా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తి శ్రీను, విజయరాఘవపురం గ్రామ ఉద్యోగస్తులు కత్తి రఘు కత్తి లింగయ్య, కత్తి నాగరాజు, సోమపంగు అంజి, సోమపంగు బుచ్చి రాములు, కత్తి కొండయ్య, పృధ్వి రాజు, వంగాల చారి, సోమపంగు లచ్చయ్య, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# 16న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం? బీసీ రిజర్వేషన్లు,బనకచర్లపై చర్చ?

**కృష్ణా గోదావరి జలాల్లో తెలంగాణకు రావల్సిన వాటా కోసం చర్చ**

**కర్నాటక రాష్ట్రంలో ఆల్మట్టి డ్యామ్ ఎత్తుపెంపు ప్రధానఅంశాలుగా చర్చ**

**సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు పై ప్రభుత్వం చర్చ**

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

ఈ నెల 16వ తేదీన రాష్ట్రమంత్రివర్గ సమావేశం కానున్నది. ఈ భేటీలో బీసీ రిజర్వేషన్ల శాతం పెంపును హైకోర్టు నిలిపివేయడం, బనకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ పై ఏపీ ప్రభుత్వం ఇచ్చిన టెండర్ నోటిఫికేషన్, కర్నాటక రాష్ట్రంలో ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు ప్రధాన అంశాలుగా ప్రధానంగా చర్చ జరగనుంది.

విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ఇప్పుడున్న బీసీ రిజర్వేషన్లకు 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం బిల్లులు పాస్ చేసి గవర్నర్, రాష్ట్రపతికి పంపించడం, ఆర్డినెన్స్ జారీ తరువాత జీఓ లు జారీ చేసి స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగానికి విరుద్ధంగా 50 శాతం రిజర్వేషన్లు దాటుతుండడాన్ని కొందరు హైకోర్టులో సవాల్ చేయడంతో, జీఓ అమలుపై ఆరు వారాల పాటు స్టే ఇచ్చిన విషయం విదితమే!

అయితే పాత విధానం ప్రకారం స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని, 50 శాతం పరిమితి దాటకూడదని హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును అధ్యయనం చేసిన తరువాత సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది.దీనిపై మంత్రిమండలి సమావేశంలో చర్చించి స్థిర నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు జరిగిన పరిణామాలు, హైకోర్టులో ప్రభుత్వం తరపున వాదించిన అంశాలు, న్యాయ నిపుణుల వెల్లడించిన అభిప్రాయంపై చర్చించనున్నారు. ఒక వేళ పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్తే ఏమవుతుందనే దానిపై కూడా అభిప్రాయాలు సేకరించనున్నారు. అలాగే, ఏపీలో పోలవరం, బనకచర్ల మధ్య లింక్ ప్రాజెక్టును చేపట్టేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పన కోసం రెండు రోజుల క్రితం టెండర్ ఆహ్వానించారు. అయితే ఈ లింకు ప్రాజెక్టుపై తొలి నుంచి తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరగా, తాజాగా కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కూడా తెలంగాణ కు లేఖ రాసింది కూడా! తెలంగాణ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇదే



కాకుండా కర్ణాటక రాష్ట్రంలో కృష్ణా నదిపై ప్రస్తుత ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచాలని నిర్ణయించి టెండర్లు ఆహ్వానించారు. ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచనున్నారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచితే మరణ శాసనం అవుతుందని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ లేఖ రాసింది. దీనిపై సుప్రీంకోర్టు లో కేసు నడుస్తున్నదని, తమ వాదనలు కూడా వినిపిస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.కృష్ణా గోదావరి జలాల్లో తెలంగాణకు రావల్సిన వాటా కోసం కొట్లాడతాం! కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ కు రావాల్సిన వాటా కోసం ఏ రాష్ట్రంతో అయినా తాము కొట్లాడతామన్నారు. గతంలో ఈ డ్యామ్ ఎత్తును 509.016 మీటర్ల నుంచి 519.6కు పెంచిన సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకించిన విషయం తెలిసిందే. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల అభిప్రాయం తీసుకోనున్నారు. ఎత్తు పెంపును ఎలా నిలువరించాలని, ముందున్న మార్గాలపై ఆరాతీయనున్నారు. ఈ అంశాలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు పై సీబీఐ విచారణ, ఫార్ములా ఈ రేసు కేసులో రాష్ట్ర గవర్నర్ మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు అనుమతిపై అనుసరిస్తున్న వైఖరి, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలు వంటి అంశాలపై మంత్రివర్గంలో చర్చించే అవకాశాలున్నాయి. అయితే ఎజెండా అంశాలు ఇప్పటి వరకు ఖరారు కానప్పటికీ, ప్రధానంగా ఈ అంశాలే ఎజెండాలో ఉండవచ్చని సచివాలయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# అమూల్య హాస్పిటల్ ఆధ్వర్యంలో కెజె ఆర్ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరం

దాదాపు 150 మందికి ఉచిత వైద్య పరీక్షలు,మందులు

పంపిణి: హాస్పిటల్ ఛైర్మన్ పందిర్ల పద్మావతి

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ 12 అక్టోబర్

కేజేఆర్ కాలనీ దిలావర్పూర్ గ్రామ పంచాయతీ నందు ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ నాణిక్య ఆధ్వర్యంలో అమూల్య హాస్పటల్ వారి సహకారంతో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది దాదాపు 150 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి కావలసిన మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ నాణిక్య అమూల్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ స్ఫూర్తి ఉమెన్ ఫౌండేషన్ చైర్మన్ పందిర్ల పద్మావతి రామ్మూర్తి గౌడ్ డాక్టర్ ఎస్ కే అన్వర్ డాక్టర్ పందిర్ల స్వాతి పెండం విజయ్ మాజీ ఎంపిటి. వీరు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు




# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్ బ్యూరో నిరగిరి వార్త.

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.హనుమకొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, తదితరులతో కలిసి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అంతకుముందు రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి , హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని, భవిష్యత్తులో వారికి ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా పోలియో వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే కార్యక్రమం నిర్వహించిన ప్రతిసారి పోలియో చుక్కలు వేయించాలన్నారు. 1995 నుండి మనదేశంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో దాదాపు 150 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేశారని కావున ఆ పరిధిలోని పిల్లలందరినీ తీసుకురావడం కేవలం అధికారుల బాధ్యత అనుకోకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.మూడు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి వీధిలోని ప్రతి ఇంటిలోని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు సంవత్సరాల వయసున్న పిల్లలు సుమారు 85000 మంది ఉన్నారని , వీరందరికీ పోలియో చుక్కలు వేసేందుకు గాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఆరోగ్యఉప కేంద్రాలు అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలల్లో 472 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈరోజు వేయించుకోని పిల్లల కోసం రేపటినుండి రెండు రోజులు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఆరోగ్య సిబ్బందితోపాటు



అంగన్వాడీ కార్యకర్తలు, మెప్మా మహిళా సమాఖ్య, నర్సింగ్ విద్యార్థులు, మున్సిపల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. 1995 నుంచి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. పోలియో వచ్చినట్లయితే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని, కాబట్టి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి బాలింతలతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితిని, అలాగే అక్కడ తల్లికి బిడ్డకు అందుతున్న వైద్య సేవలను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర పరిశీలకులు జే.వి. శ్రీనివాసరావు , డాక్టర్ ప్రసాద్, అశోక్ లు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పలు పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి కార్యక్రమ అమలు తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య, రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు ఇ. వి. శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి,అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి.మదన్ మోహన్ రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, జిల్లా టీవీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు , ట్రై సిటిస్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ గీత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ భగవాన్ దాస్ 22వ వర్ధంతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



దళిత, బహుజనులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు చేసిన దివంగత బీ ఆర్ భగవాన్ దాస్ 22వ వర్ధంతినీ పురస్కరించుకొని ఆదివారం హనుమకొండ ఆశోక జంక్షన్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నగర మేయర్ గుండు సుధారాణి.ఈ కార్యక్రమం లో లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులలకు పోలియో చుక్కలు వేయించాలి.

# జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం వరంగల్ నగరంలోని చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారు అన్నారు. తరువాత రెండు రోజులు ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహ లకు, ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పల్స్ పోలియో కార్యక్రమమును నిర్వహించడం వలన పోలియో వ్యాధి కేసులు నమోదు కావడం లేదు అయినా మన పొరుగు దేశాలలో పోలియో కేసులు నమోదు అవుతున్నట్లు తెలుసుకొని ప్రభుత్వ ఆదేశాలతో దానికి అనుగుణంగా పట్టణ ప్రాంతాలలో సబ్ నేషనల్ ఇమినైజేషన్ కార్యక్రమమును నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలే రేపటి దేశానికి సంపదని పిల్లల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరినారు. గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలలో రక్తహీనత సమస్యలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా పరీక్షలు నిర్వహించుకుని తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ పట్టణ ప్రాంతంలో ఈ వ్యాక్సినేషన్ ఆదివారం ఈరోజు నిర్వహిస్తున్నామని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల బిడ్డ వరకు పల్స్ పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ప్రజలంతా స్వచ్ఛందంగా తమ పిల్లలను వ్యాక్సినేషన్ సెంటర్ కి తీసుకువచ్చి వ్యాక్సిన్ ఇప్పించాలని కోరినారు. వ్యాక్సినేషన్ తీసుకోవడానికి అర్హత కలిగిన 20వేల 121 మంది పిల్లల గాను 98 శాతం మంది పిల్లలకు ఇవ్వడం జరిగినదని తెలిపినారు.



ఈరోజు పోలియో వ్యాక్సినేషన్ తీసుకొని పిల్లలను రేపు మా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా ఇంటింటికి సర్వే నిర్వహించి మిస్సయిన ప్రతి బిడ్డకు వ్యాక్సినేషన్ వేయిస్తామని తెలిపినారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో సి కె ఎం, ఎంజీఎం ,చింతల్, దేశాయిపేట ,పోర్ట్ వరంగల్ ,కీర్తి నగర్ , రంగషాయిపేట, ఎస్ ఆర్ ఆర్ తోట ,కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 101 వ్యాక్సినేషన్ సెంటర్ల ద్వారా బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ ట్రాన్సిస్ట్ పాయింట్ల ద్వారా 7 మొబైల్ టీం ల ద్వారా వ్యాక్సిన్ ఇవ్వబడుతుందని తెలిపారు. దీనికి సంబంధించిన కేంద్రాలలో సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు . అలాగే ట్రాన్సిస్ట్ పాయింట్లలో 24 గంటలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈరోజు రాత్రి 12 గంటల 28 నిమిషాలకు వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రారంభించామన్నారు.కాబట్టి ప్రజలు స్వచ్ఛందంగా పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించాలని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 35 వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, స్టేట్ అబ్జర్వేర్స్ డాక్టర్ ప్రసాద్, అశోక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ ,స్థానిక వైద్యాధికారి డాక్టర్ దిలీప్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

# మీడియన్ లలో పచ్చదనం పెంపొందించేలా చర్యలు

నగర మేయర్ గుండు సుధారాణి.

అదాలత్ సుబేదారి ప్రాంతాల్లో మీడియన్ ల పరిశీలన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మీడియన్ లలో పచ్చదనం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.ఆదివారం హన్మకొండ పరిధి అదాలత్ సుబేదారి ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయిలో లో మీడియన్ లను పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరాన్ని పచ్చదనం పరిచేలా చర్యలు చేపట్టాలని ప్రధాన రోడ్ల మధ్యలో ఉండే మీడియన్ ల పై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం గ్రీనరీ ఉండేలా చూడాలని పచ్చదనం కోసం గ్రీన్ బడ్జెట్ పేరిట 10% నిధులు వెచ్చిస్తున్నామని ఇందులో భాగం గా నర్సరీ లలో మొక్కలను పెంచడం తో పాటు వన మహోత్సవం లో భాగం గా మొక్కలను కూడా అందజేస్తున్నట్లు మేయర్ తెలిపారు.ఈ సందర్భం గా శానిటేషన్ తీరు ను పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ. వద్దిరాజు రవిచంద్రను ఉర్సు నరకాసుర వద కార్యక్రమానికి ఆహ్వానించిన నరకాసుర ఉత్సవ కమిటీ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రాచీన సాంప్రదాయాలను ఆచారాలను గతంలో జరిగిన సంఘటనలను నేటి తరానికి తెలియజేయడానికి నరకాసురవదా లాంటి ఉత్సవములు ఎంతో ఉపయోగపడతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు అన్నారు దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 19వ తారీఖున జరుగు ఉత్సవములు అతి వైభవంగా నిర్వహిస్తున్నామని ఇట్టి నరకాసురవ ఉత్సవాలకు విశిష్ట అతిథిగా తమరు విచ్చేయాలని నరకాసురవద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని శాలువకప్పి ఆహ్వాన పత్రికను వారి స్వగృహంలో అందజేశారు గత 23 సంవత్సరాల నుండి ఉర్సుగుట్ట కూడా ప్రాంగణంలో 58 అడుగుల ఎత్తుతో ఉన్న నరకాసుర వద విగ్రహమునకు బాంబులు అమర్చి పేల్చి వేస్తున్నామని అధ్యక్షులు మరుపల్ల రవి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కు తెలియపరిచినారు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నరకాసుర వధ ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరు అవుతానని నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కమిటీకి తెలియపరిచినారు ఇట్టి కార్యక్రమంలో నరకాసుర వధ ప్రతినిధులు కనుకుంట్ల రవి మరుపల్ల గౌతం ఆవునూ రి రామ్మూర్తి దూడే బాల కొమురెల్లి వనం కుమార్ శెట్టి మోహన్ అన్న కుమారస్వామి టం టం నరసింహ ఆవునూరు ఐలేశం మరుపల్ల శివ గౌడ రాము కాటం సతీష్ ద్రౌప తి సురేష్ లు ఉన్నారు.



# నేడు రేపు నీటి సరఫరా బంద్

ధర్మసాగర్ వద్ద 60 ఏం ఎల్ డి మోటార్ లలో సాంకేతిక సమస్యలు.

అండర్ రైల్వే గేట్ ప్రాంతం, విలీన గ్రామాల్లో నీటి సరఫరా లో అంతరాయం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ధర్మసాగర్ వద్ద మిషన్ భగీరథ కు చెందిన 60 ఏం ఎల్ డి మోటార్ లలో సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల రెండు రోజులు సోమ మంగళ వారాలునీటి సరఫరా ను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ నేడోక ప్రకటన లో తెలిపారు.ఈ కారణం గా గ్రేటర్ వరంగల్ పరిధి లోని విలీన గ్రామాలతో పాటు అండర్ రైల్వే గేట్ ప్రాంతం లో రెండు రోజులు నీటి సరఫరా జరగదని ఈ ప్రాంత వాసులు గమనించి బల్దియా కు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నర్సంపేటలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధం బీసీ రిజర్వేషన్ల పోరాట కమిటీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఢఫోడిల్స్ హైస్కూల్ కమిటీ హాలులో బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లకు హైకోర్టు తీర్పు ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు జాతీయ రహదారుల దిగ్బంధం సోమవారం నర్సంపేటలోని వరంగల్ రోడ్ లో గల అమరవీరుల జంక్షన్ జాతీయ రహదారి దిగ్బంధాన్ని నర్సంపేట పట్టణంతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు డ్యాగల శ్రీనివాస్, మహాదేవుని జగదీష్, కొల్లూరి లక్ష్మినారాయణ,గుంటి సంజీవ, చింతల నరేందర్, ఎలకంటి విజయ్ కుమార్,రామగిరి రవి, గట్ల నాగేశ్వరరావు ఓర్సు సాంబయ్య, చిలువేరు కొమ్మాలు, కందికొండ కుమారస్వామి, కోల వెంకటేశ్వర్లు, మద్దెల శ్రీనివాస్, దూదిమట్ల మల్లికార్జున్, వేల్పుల కన్నయ్య, లక్కర్త రమేష్, గాండ్ల శ్రీనివాస్, ముదురుకోళ్ల రాజు, పుల్లూరి లక్ష్మి నారాయణ, ఎంగళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## 40వ డివిజన్లో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పోలియో మహమ్మారిని తరలి కొట్టడానికి చిన్న పిల్లలకు పోలియో చుక్కలను తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలని వేయించాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఆదివారం రోజున ప్రభుత్వం పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి చిన్న పిల్లలకు పోలియో చుక్కలను వేసినారు గతంలో పోలియో చుక్కలు వేయని కారణంగా అనేకమంది చిన్నారులు అంగ వైకల్యం చెంది దుర్భర జీవన ము కొనసాగిస్తున్నారని అన్నారు తమ పిల్లలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాబోవు రోజులలో ఆరోగ్యంగా జీవనం కొనసాగించాలంటే తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు ఇట్టి కార్యక్రమంలో ఏఎన్ఎం ఏ భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు పి అనిత బి సుమిత్ర ఆర్పీలు కే రాధిక డి శ్రీలత ఎస్ లావణ్యలు ఉన్నారు.



# డివిజన్లోని జరుగుతున్నా అవకతవకలు ప్రశ్నిస్తే గుండాలచే బెదిరింపు

ఖిలా వరంగల్ కార్పొరేటర్ ఓ భర్త దౌర్జన్యం.

జరుగుతున్న సంఘటనల గురించి రాసిన పాత్రికేయులకు ఫోన్ ద్వారా బెదిరింపు

అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి వలస యదేచ్ఛగా అక్రమాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




వరంగల్ ఖిలావరంగల్ లో ఓ కార్పొరేట్ భర్త ఆగని ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోయినవి భారతీయ జనతా పార్టీకి చెందిన సోషల్ మీడియా ఇంచార్జీని ఇనుముల అరుణ్ ను ఫోన్లో భయభ్రాంతులకు గురి చేసిన మాజీ కార్పొరేటర్ అదే డివిజన్ కు చెందిన మరో యువకుని పై దాడి చేసిన మాజీ కార్పొరేటర్ అనుచరులు రోజుకు రోజుకు డివిజన్ లో పెరుగుతున్న కార్పొరేటర్ భర్త అరాచకాలు కార్పొరేటర్ భర్త తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న స్థానికులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డు అదుపు లేకుండా అక్రమార్జన చేస్తున్న ఆ కార్పొరేటర్ గత 10 సంవత్సరాలుగా డివిజన్ సమస్యలను పక్కన పెట్టి పంచాయతీలతో కాలాతీతం చేస్తున్న అధికార పార్టీ నాయకుడు తాగునీటి అందించాలని స్థానిక మహిళలు ఇంటి ఎదుట ధర్నాకు దిగిన పరిష్కరించని వైనం వాస్తవాలను ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్న నాయకుడు మరో షాడో పాత్రికేయని అడుగుజాడలలో నడుస్తూ బజారున పడుతున్న కార్పొరేటర్ భర్త వైనం

# ముదిగొండలో కోతులు, కుక్కల బెడద ప్రజలు భయంతో ఇబ్బందులు

**ముదిగొండ, అక్టోబర్ 12, నీలగిరి వార్త.**

ముదిగొండ గ్రామం ప్రజలు కోతులు, కుక్కల బెడదతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం మాత్రమే కాదు, మొత్తం గ్రామం కోతుల గుంపులతో నిండిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వీధుల్లో తిరుగుతూ కోతులు ఇళ్ళ మీద ఎగరడం, తినుబండారాలు దోచుకోవడం, చిన్నపిల్లలను భయపెట్టడం రోజువారీ సన్నివేశమైపోయింది.అదే విధంగా వీధి కుక్కల సంఖ్య కూడా ఎక్కువై, రాత్రివేళల్లో గ్రామ ప్రజలు బయటకు రావడానికే భయపడుతున్నారు. స్కూలుకు వెళ్లే పిల్లలు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు భయంతో నడుస్తున్నారు. పలు సార్లు కుక్కల దాడికి గురై గాయపడిన వారూ ఉన్నారని గ్రామస్థులు చెబుతున్నారు.గతంలో అఖిలపక్ష నాయకులు, ప్రజలు కలిసి పలుమార్లు పంచాయతీ అధికారులకు, మున్సిపల్ శాఖకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."పగలు కోతుల భయం, రాత్రి కుక్కల భయం ు ఇల్లు బయట అడుగు పెట్టలేని పరిస్థితి" అని ప్రజలు అంటున్నారు.ముదిగొండ ప్రజలు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని కోతులు, కుక్కల సమస్యను పరిష్కరించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు."మా గ్రామం మళ్లీ ప్రశాంతంగా మారాలని కోరుకుంటున్నాం" అని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం

ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీ పోచంపల్లి తో కార్యకర్తలకు దిశా నిర్దేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా బీసీలు చాలా కోపంతో ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు కాంగ్రెస్ నాయకులు హామీలెన్నో ఇచ్చి ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో రైతులు, విద్యార్థులు,యువత, మహిళలు,ఆటో కార్మికులు, ఉద్యోగులు,వ్యాపారులు ప్రభుత్వంపై మండిపడుతున్నారని చెప్పారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీకి జరుగుతున్న ఉప ఎన్నిక నేపథ్యంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు యూసఫ్ గూడ డివిజన్ బాధ్యతలను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు అప్పగించారు.ఈ సందర్భంగా ఆయన బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్య కార్యకర్తలతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేశారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, మంగళారపు లక్ష్మణ్ తదితర ప్రముఖులు పోలింగ్ స్టేషన్ల వారీగా కార్యకర్తలకు ఓటర్ల జాబితాలను అందజేసి బాధ్యతలు అప్పగించారు అనంతరం ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు రిజర్వేషన్స్ పెంపుదల పేరిట బీసీలను నమ్మించి మోసం చేశారని, ద్రోహం తలపెట్టారని కాంగ్రెస్ పాలకుల వైఖరిని నిశితంగా విమర్శించారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పడవని, హైదరాబాద్ నగరాన్ని గొప్పగా అభివృద్ధి చేసిన, తెలంగాణను బంగారుమయంగా తీర్చిదిద్దిన కేసీఆర్ వైపు ప్రజలు చూస్తున్నారన్నారు.తమకు బీఆర్ఎస్ పార్టీనే దిక్కు కేసీఆరే తెలంగాణ జాతిపిత,దిక్సూచి అని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నారని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఘన విజయం సాధించి గులాబీ జెండా ఎగరడం ఖాయమని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీకాంత్,వాసాల వెంకటేష్,గుండ్లపల్లి శేషగిరిరావు,జెన్నాయికోడే జగన్మోహన్,పర్వతం సతీష్,కోట్ల వినోద్ కుమార్,పవన్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# జయహో మారథాన్

## నగర యువతను ఉర్రూతలూగించిన

## మారథాన్ మూడవ ఎడిషన్ .....

## మరియు 21 లతో ఉల్లాసంగా

## ఉత్సాహంగా పరుగులు పెట్టిన యువత .....

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ రన్నర్స్ సైక్లిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటి రెండు ఎడిషన్లు దిగ్విజయంగా పూర్తి కావడంతో మూడవ ఎడిషన్ ను అక్టోబర్ 12 ఆదివారం ఉదయం అంబేద్కర్ స్టేడియం లో నిర్వహించడంతో యువతలో క్రేజ్ పెరిగి కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది . కె ఆర్ సి ఏ ఐ వి వై విద్యాసంస్థల అధినేత అయిన పసుల మహేష్ మనకోసం మన కరీంనగర్ ప్రజల కోసం నగరవాసుల ఆరోగ్యం దృష్ట్యా , డ్రగ్స్ రహిత సమాజం కోసం తన గ్రూప్ సభ్యులు రవీందర్, డాక్టర్ అజయ్ ఖండాల సివి రావ్ , పద్మావతి సభ్యుల సహకారంతో మారథాన్ మూడవ ఎడిషన్ ను నిర్వహించారు . సందర్భంగా పసుల మహేష్ మాట్లాడుతూ , ఉరుకుల పరుగుల జీవితంలో శరీరానికి అలసట లేకుండా పోయి నగర వాసులు ఒత్తిడితో కూడిన జీవనం కొనసాగిస్తున్నారని నగర వాసులకు అలాంటి అలవాట్లను మార్చే ఉద్దేశంతో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ఒకటైన మారథాన్ ను డ్రగ్స్ రహిత సమాజం కోసం నిర్వహిస్తున్నామని దీనిలో నాలుగు కేటగిరీలు ప్రవేశపెట్టామని , 3%ఎ , 5 ఎ , 10 ఎ , 21 ఎ% రన్నింగ్ చేయలేని వారు జాగింగ్ చేయవచ్చని , జాగింగ్ చేయలేని వారు , వాకింగ్ కూడా చేసి పూర్తి చేయవచ్చని , దీని ద్వారా నిత్యజీవితంలో మనకు ఎదురయ్యే అనారోగ్య సమస్యలను తగ్గించి , మానసిక స్థితి మెరుగుపడుతుందని , బాడీ ఫిట్నెస్ గా ఉండడానికి దోహదపడుతుందని ప్రజలలో ఐక్యత , ఉత్సాహం , మరియు స్నేహభావం పెరుగుతుందని , పరుగుల ఉత్సవం లాగా ఉంటుందని మాదకద్రవ్యాలు మన జీవితాన్ని నాశనం చేస్తాయని , వాటినుండి దూరంగా ఉండి క్రీడలు వ్యాయామం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలి అనే సందేశాన్ని నగర వాసులకు తెలియజేయడమే ఈ మారథాన్ ముఖ్య ఉద్దేశమని , మత్తు లేని భారత్ మన లక్ష్యం , అని , మాదకద్రవ్య రహిత సమాజం



మనందరి కల అని వారు పిలుపునిచ్చారు . ఈసారి ఊహించలేనంతగా ఎనిమిది వేలకు పైగా నగరవాసులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఉత్సాహంగా పాల్గొనడంతో సంతోషంగా ఉందనివారుపేర్కొన్నారు .ముఖ్యఅతిథి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కోయ, చీఫ్ గెస్ట్ గా వేముల శ్రీనివాస్ ఓ ఎస్ డి పరుగుల ఉత్సవ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు . సిద్ధార్థ పాఠశాలల చైర్మన్ దాసరి శ్రీ పాల్ రెడ్డి , తేజస్ టిఫిన్స్ అకాడమీ విద్యార్థులు , లారెల్ పాఠశాలల విద్యార్థులు , కోట పబ్లిక్ స్కూల్ విద్యార్థులు , ఆల్ఫోర్స్ పాఠశాలల విద్యార్థులు , ఎస్ ఆర్ ఆర్ కాలేజీ విద్యార్థులు , %చీజజ% కేడెట్లు మరియు స్త్రీ పురుషులు అనే బేధం లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా సమయపాలన పాటిస్తూ అందరూ ఈ మారథాన్ లో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని ఆడి పాడడం జరిగింది .అనంతరం 3%ఎ , 5ఎ 10 ఎ , 21ఎ% పూర్తిచేసుకుని వచ్చినవారికి అల్పాహారం మరియు మెడల్స్ , ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది , మరియు 3%ఎ , 5ఎ 10 ఎ 21 ఎ% పరిగెత్తి మొదటి స్థానంలో ఉన్నవారికి కూడా నగదు ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేశారు . దీనికి సహకరించిన జిల్లా పాలన యంత్రాంగం కు మరియు , పోలీస్ డిపార్ట్మెంట్ వారికి , మరియు మద్దతు తెలిపిన తేజాస్ డిఫెన్స్ అకాడమీకి , కరీంనగర్ డెయిరీ సుమ హాస్పిటల్ , పెద్దపల్లి డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ , ఉషా ఖండల్ స్కిన్ లేజర్ సెంటర్ లకు సభ్యులు శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు

## ఎస్పీ ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన - ఎల్లారెడ్డి పోలీసులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ రాజేష్ చంద్ర ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారం ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీ ఎస్ శ్రీనివాస్ రావు ఉత్తర్వుల మేరకు స్థానిక ఎల్లారెడ్డి ఎస్ ఐ బి మహేష్ ఆధ్వర్యంలో స్థానిక పరిధిలోని ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను పాటించడం, రహదారి భద్రత మరియు ప్రజల రక్షణకు ఆటోడ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.డ్రైవర్లు ఎల్లప్పుడూ తమ వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఆర్ సి, ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోకుండా, సౌండ్ బాక్సులు పెట్టకుండా ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచనలు చేశారు.డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదు, మద్యం లేదా మత్తు పదార్థాలు వాడి వాహనం నడపరాదు, అలాగే పోలీస్ తనిఖీల సమయంలో సహకరించడం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. అంతేకాక, సందేహాస్పద వ్యక్తులు లేదా నేర సంబంధిత సమాచారం ఉంటే వెంటనే 100 నంబర్ కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ద్వారా రహదారి ప్రమాదాలు తగ్గే దిశగా పోలీస్–ఆటోడ్రైవర్ల మధ్య సమన్వయం మెరుగుపడేందుకు ఉద్దేశించబడింది.ఎల్లారెడ్డి పోలీసు శాఖ తరఫున ఆటోడ్రైవర్లను ు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించి, సురక్షితమైన, శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో భాగస్వాములు కావాలని కోరాడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ 2 సుబ్రమణ్య చారి, హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి కానిస్టేబుల్స్ రాజేశ్వర్ హోమ్ గార్డ్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లాలో ఘనంగా సమాచార హక్కు చట్టంబి2005 20వ వార్షిక వారోత్సవాలు

### - ఘనంగా నిర్వహించిన రాష్ట్ర డైరెక్టర్ సలీం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో సమాచార హక్కు చట్టంబి2005 20వ వార్షిక వారోత్సవాలు ఘనంగా నిర్వహించిన రాష్ట్ర డైరెక్టర్ సలీం. సమాచార హక్కు చట్టం 2005 ఇది ఒక వజ్రాయుధం ఈ చట్టం 12 అక్టోబర్ 2005న భారత పార్లమెంట్లో అమలైంది అంటే 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 3 అక్టోబర్ 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరకు వివిధ జిల్లాలో, ఆయా మండల కేంద్రాలలో, గ్రామాలలో, తండాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రతి పౌరుడు చట్టాల గురించి తెలుసుకోవాలని అవసరం ఉన్నది అన్నారు. భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులలో సమాచార హక్కు చట్టం కూడా ముఖ్యమైన చట్టమని తెలియజేస్తూ ప్రతి మహిళ, ప్రతి పౌరుడు ఈ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ఆదివారం 20 వార్షిక వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కోసి రాష్ట్ర డైరెక్టర్ సలీంకు తినిపించి, యాక్టివిస్టులు,ప్రతినిధులు ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి మీడియా ఇంచార్జ్ సయ్యద్ జావిద్, జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, ఉపాధ్యక్షులు ఎంవి భాస్కర్, మహిళా అధ్యక్షురాలు న్యాయవాది ఏజిపి షబానా బేగం, మహిళ కార్యదర్శి షర్ట్ ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ జోనల్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, ఉపాధ్యక్షులు ఎంవి భాస్కర్, మహిళా అధ్యక్షురాలు న్యాయవాది ఏజిపి షబానా బేగం, మహిళ కార్యదర్శి సట్ల జమున, ప్రతినిధులు కామారెడ్డి జిల్లా సలహాదారులు రాజేశ్వర్, అన్వర్ గౌరీ,పంతులు రవి, మొహమ్మద్ తాహెర్, రాజంపేట మండల మొహమ్మద్ అధ్యక్షులు వడ్ల అశోక్, మహిళా కార్యదర్శులు ఫరీదా బేగం, భాగ్యలక్ష్మి, శ్రీనివాసరాజు, డైరీ లింగం తదితరులు పాల్గొని సహచట2005- వారోత్సవాలను ఘనంగా ముగించినారు.

# 18వతేదీ తెలంగాణ బంద్

### బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ పిలుపు

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**



18వ తేదీ జరగబోయే తెలంగాణ బంద్ విజయవంతం చేయాలని పార్టీలకు అతీతంగా బీసీ సంఘాలకు నేతలు ప్రతి బీసీ బిడ్డ అందరం ఏకమై బీసీల సత్తా ఏందో బంద్ ద్వారా చూపిద్దామని మీ అందరిని పేరుపేరునా పిలుపునందిస్తున్న ము. ఆదిమల్లేశం పటేల్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బీసీలతో ఆటలాడుతున్న ప్రభుత్వాలకు హెచ్చరించుకుంటూ మనందరం ఏకమౌదం ఒకటవుదాం బందును విజయవంతంచేద్దాం. మీకెందుకు పది శాతం మాకెందుకు ఇవ్వరు 42% శాతం బంద్ ద్వారా 18వ తారీకు నాడు నిరసన కార్యక్రమం చేపడతాం బీసీ లందరూ తరలి రండి. విజయవంతం చేసి చూపిద్దాం బీసీల సస్తాయంటదో ప్రభుత్వానికి తెలియజేద్దాం అని బీసీల తరపున ఆది మల్లేశం తెలిపారు.

## వేములవాడ బీజేపీ అర్బన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నేతలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. రాజన్న మొక్కులు రాజన్నకే చెల్లించాలి గాని భీమన్నకు ఎలా చెల్లిస్తారు అంటూ బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు రాజరాజేశ్వర స్వామి దర్శనాలను ప్రజలకు దూరం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. దర్శనాలను బందు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ నాయకులు హెచ్చరించారు అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ అర్బన్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు..

### రూట్ మార్చ్ లో... స్వయంసేవక్ గా కేంద్రమంత్రి బండి సంజయ్..

### కరీంనగర్లో స్వయంసేవకుల భారీ కవాతు (పథ సంచలన్)...

### వందేళ్లుగా సమాజ , మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ....

### లిఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయండి...

### విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి, ప్రధాన వక్త అయచితుల లక్ష్మణరావు

**కరీంనగర్ ప్రతినిధి నిలబడి వార్త:**

రాష్ట్రీయ సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు కరీంనగర్లో ఘనంగా జరిగాయి. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ వ్యాప్తంగా ఇటీవల విజయదశమి ఉత్సవం పేరిట చేపట్టిన ప్రోగ్రామ్లు, రూట్ మార్చ్ కార్యక్రమాలన్నీ విజయవంతంగా కొనసాగాయి.. సంఘ్ శతాబ్ది సందర్భంగా ఆర్ఎస్ఎస్ సమాజ పరివర్తన ద్వారా దేశ పరమవైభవం సాధ్యమని పంచ పరివర్తన్ కు పిలుపునిచ్చింది. స్వయంసేవకులు కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, సామాజిక పరివర్తన, పర్యావరణం , పౌర విధుల పట్ల ఆలోచించేలా కార్యక్రమాలపై దిశా నిర్దేశనం చేసింది . శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్లో స్వయంసేవకులు ఆదివారం సాయంత్రం భారీ కవాతు ప్రదర్శన చేపట్టారు. శాతవాహన యూనివర్సిటీ రోడ్ లోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నుండి కరీంనగర్ పట్టణంలో పలు ప్రాంతాల మీదుగా రాంనగర్ వరకు రూట్ మార్చ్ ( పథ సంచలన్) కార్యక్రమం కొనసాగింది. తదనంతరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మైదానంలో సంచలన్ సమరోప్ (ముగింపు సమావేశం) జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్త గా హాజరైన విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయ చితుల లక్ష్మణరావు మాట్లాడుతూ సంఘ్ స్థాపకులు డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ ఆత్మవిశ్వాసంతో, దూర దృష్టితో 1925 సంవత్సరంలో విజయదశమి రోజున ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా సమాజ, మాతృ భూమి సేవ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు. భారతదేశ సమస్యలకు మన సమాజంలో ఉన్న అనైక్యతే ప్రధాన కారణమని డాక్టర్ జి భావించారని, ఆ దిశలోనే జాతిని సంఘటితం చేసే కార్యానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సమాజ , దేశహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలల నుంచి కావాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. సామాజిక స్పృహ, జాతీయ భావన, సంఘటిత దృష్టి,



నిస్వార్థం, తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండడం, ఈర్ష ద్వేషం లేకుండా ఉండే వ్యక్తుల నిర్మాణం కోసమే ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఒక గంట శాఖ కార్యక్రమాల ద్వారా సమాజంలోని వ్యక్తుల్లో పరివర్తన తీసుకురావాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ ఇన్నేళ్లుగా నిరంతరాయంగాకొనసాగుతుందన్నారు.సంఘ్ ప్రారంభం నుండి హిందూ సామాజానికి అవసరమైన ప్రతి విషయంలో పనిచేస్తూ వస్తుందన్నారుహిందూ సమాజంలో మనమందరం ఒకే జాతి వారం అనే భావన నిర్మాణం కావాలన్నారు. హిందుత్వాన్ని మతకోణంలో , రాజకీయ కోణంలో ఆలోచించినంతవరకు ఆర్ఎస్ఎస్ ని అర్థం చేసుకోలేమని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే ఒక ఆరు నెలలు సంఘంలో వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చిన సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ జీ చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్య అతిథి సిద్ధార్థ స్కూల్స్ అధినేత దాసరి శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. సమాజం కోసం పనిచేస్తున్న స్వయంసేవకులు అభినందనీయులన్నారు. దేశానికి ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థ ఎంతో అవసరమన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి, నగర సంఘ చాలక్ హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి , కార్యవాహ చామ మహేశ్వర్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## శేమునాపల్లి లో వ్యవసాయ మోటారు చోరీ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని శేమునాపల్లి గ్రామంలో తెలుగుచర్ల మహేష్ పొలంలో వ్యవసాయ మోటారు చోరీకి గురైందని ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఎప్పటిలాగే శనివారం వ్యవసాయ పనులు చేసుకుని ఇంటికి వెళ్లి ఆదివారం ఉదయం పొలంలోకి వెళ్లి చూసేసరికి వ్యవసాయం మోటారు, కరెంటు బోర్డు వైర్లు కనిపించక పోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించి, బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు వీటి విలువ సుమారు పదివేలకు పైగా ఉంటుందని తెలిపారూ.

## రోడ్డున పడ్డ గిరిజనగురుకుల ఉపాధ్యాయులు

### గిరిజన గురుకుల ఉపాధ్యాయుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నాయక్

**అల్లూరి జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి**

గిరిజన గురుకుల పాఠశాలలో సుమారుగా 15 నుండి 20 సంవత్సరాలు విద్యార్థిని విద్యార్థులకు విద్యని అభ్యాసించిన ఉపాధ్యాయులకు మెగా డిఏసి ద్వారా అన్యాయం జరిగిందని గిరిజన గురుకుల ఉపాధ్యాయుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నాయక్ అన్నారు. ఆదివారం అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1143 మంది మెగాడిఏసి వల్ల రోడ్డున పడాల్సిన పరిస్థితి నేడు వచ్చిందని, దీనిపై ప్రభుత్వం స్పందించి తగు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ మెగా డీఎస్సీ వల్ల 15 నుండి 20 సంవత్సరాలు పనిచేసిన గిరిజన గురుకుల ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందన్నారు.



# తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం మహాసభలు

## మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ రాజమల్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లో పద్మశాలి సంఘ భవనంలో జరిగాయి ఈ యొక్క మహాసభలలో సిరిసిల్ల మున్సిపల్ నుండి వేములవాడ మున్సిపల్ నుండి యూనియన్ ప్రతినిధులు 60 మంది పాల్గొని మహాసభలను విజయవంతం చేశారు ఈ యొక్క మహాసభలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్నటువంటి మున్సిపల్ సిరిసిల్ల వేములవాడలో సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల కాలంలో కార్మికులు చేసిన పోరాటాలు రాష్ట్ర కమిటీ పిలుపులు కార్మికులు సాధించుకున్న హక్కులు మరియు రాబోయే మూడు సంవత్సరాలలో సాధించుకోవాల్సిన హక్కుల గురించి చర్చించుకొని భవిష్యత్ ప్రణాళికలు వేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ రాజమల్లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా అనేక పోరాటాలు సాధించుకోవాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని రాబోయే కాలంలో కార్మికులందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని అన్నారు అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ యూనియన్ సిఐటి అనుబంధం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుర్రం అశోక్ ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కాసర్ల శంకర్ మరో మరో 10 మంది ఆఫీస్ బేరర్స్ గా మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి










కోవడం రమణ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ము సం రమేష్ ప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముక్తికాంతం అశోక్ ఐద్వాజిల్లా ప్రధాన కార్యదర్శి జావాజి విమల శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ సూరం పద్మ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మున్సిపల్ యూనియన్ వేములవాడ పట్టణ అధ్యక్షులు సర్పిల్లి నరేష్ ప్రధాన కార్యదర్శి దుబ్బలచ్చయ్య రాష్ట్ర నాయకులు వాయిలాల లక్ష్మి సిహెచ్ లింగయ్య సిరిసిల్ల మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు మరో 50 మంది సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ నుండి ప్రతినిధులుగా హాజరై సభను విజయవంతం చేశారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో వంగపల్లి అంజయ్య స్వామి జన్మదిన వేడుకలు

## రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి జన్మదినం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి జన్మదినం సందర్భంగా ఆదివారం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి లో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో అల్పాహారం అరటి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు కుకుటపు చంద్రశేఖర్ భువనగిరి పట్టణ అధ్యక్షులు చీకటిమల్ల రాములు కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్ కోశాధికారి జంగాల హనుమంతరావు సభ్యులు కుకుటపు అశోక్ రుక్కయ్య వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు పాలకుర్తి వేణుమాధవ్ మరియు కాంగ్రెస్ నాయకులు సాల్వేర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.









# 19న వేములవాడకు శృంగేరి పీఠాధిపతి రాక

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





వేములవాడ రాజన్న ఆలయం లో ఈ నెల 19వ తేదీన ఆదివారం శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు విధుశేఖర భారతి స్వామి వారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి రానున్నారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు శృంగేరి పీఠాధిపతి రాక సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై వేముల వాడలోని రాజన్న ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ విప్ ఎస్పీ మహేష్ బి గితే దేవదాయ శాఖ సలహాదారు గోవింద హరి ఆలయ ఈఓ రమాదేవితో కలిసి ఆదివారం సమీక్షించారు ఆలయ స్థానాచార్యులు ఇంజనీ రింగ్ అధికారులతో సమావేశం అయ్యారు. పీఠాధిపతి రానున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

# సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఏటా మధుకర్ మృతి పట్ల ఆదివారం సంతాపం తెలిపారు. జిల్లాలోని వేమనపల్లి మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు మధుకర్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు. సమాజంలో ఎవరైనా ఆత్మహత్యకు పాల్పడటం అంటే సాటి మనిషిగా తట్టుకోలేని దుఃఖం మిగుల ఎస్తుందని అన్నారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వినోద్ కుటుంబ సభ్యుల తరుపున సానుభూతి తెలియజేస్తూ అన్నివిధాలా అండగా ఉంటానని ప్రభుత్వ పరంగా ఆదుకు ంటామని అన్నారు. మధుకర్ ఆత్మహత్యకు సంబంధించి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మధుకర్ మరణానికి కారకులైన వ్యక్తులను చట్టం విడిచిపెట్టదని స్పష్టం చేశారు.



# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

- అందరి సలహాలు, సూచనల మేరకు గుడి అభివృద్ధి, విస్తరణ పనులు చేయిస్తాం
- రాజన్న ఆలయ మూసివేత ఉండదు స్వామివారికి నిత్య పూజలుకొనసాగుతాయి
- రాజన్నకు మొక్కలు, ఇతర పూజలకు భీమేశ్వరాలయంలో అన్ని ఏర్పాట్లు
- ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరూ సహకరించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భక్తుల విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై ఆలయ ఆవరణలోని చైర్మన్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ విప్ ఆదివారం మాట్లాడారు శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి, వాస్తు, పండితులు, అర్చకులు పట్టణ ప్రముఖుల సలహాలు సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు మొదలు అయ్యాయని వివరించారు




# వేములవాడ రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర సీఎం ఓఎస్డీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందస్తుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు స్వస్తి వాచనంతో స్వాగతం పలికారు. తదుపరి దర్శనం మరియు అనంతరం మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.రాజన్న ఆలయ ఏఈఓ బి.శ్రీనివాస్ వేముల శ్రీనివాస్ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.



# నేడు సోమవారం సిరిసిల్ల జిల్లాలో యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం

## రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం.హరిత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్క రించే లక్ష్యంతో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను రేపు సోమవారం యథావిధిగా కొనసాగి ంచనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం హరిత తెలిపారు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభ మవు తుందని ఆమె ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ప్రజలు తమ సమస్యలు ఫిర్యాదులు వినతిపత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించి పరిష్కారం పొందవచ్చని కలెక్టర్ హరిత సూచించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు సమాధానాలు అందించాలని కూడా కలెక్టర్ హరిత ఆదేశించారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్లను తమ ఉద్యోగాలలో యదావిధిగా కొనసాగించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

**నీలగిరి వార్త:**



కామారెడ్డి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో పనిచేస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్లను తమ ఉద్యోగాలలో యదావిధిగా కొనసాగించాలి. ఆరు నెలల పెండింగ్ వేతనాలు అడిగినందుకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఉద్యోగుల తొలగింపు అన్యాయం అని సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పేర్కొన్నారు.చంద్రశేఖర్ మాట్లాడుతూ %-% డాటా ఎంట్రీ ఆపరేటర్లు గత కొన్ని సంవత్సరాలుగా నిబద్ధతతో ఆసుపత్రి కి సేవలు అందిస్తున్నారని ఇప్పుడు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా వారిని ఉద్యోగాల నుండి తొలగించడం అన్యాయమని అన్నార. ఆరోగ్యశ్రీ సేవల్లో వారి పాత్ర కీలకమైనదనీ వారిని తొలగించడం వల్ల దూర ప్రాంతాల నుండి కామారెడ్డి జిల్లా జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగుల సేవలకు అంతరాయం కలుగుతుందనీ ప్రస్తుతం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు.లి ఇట్టి విషయాన్ని పట్టించుకునే అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ఎవరూ లేకపోవడం శోషనీయమని అన్నారు ఇప్పటి వరకు సేవలందించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లను తక్షణం తిరిగి విధుల్లో కొనసాగించాలనీ,వేతనాలు మరియు పెండింగ్ బకాయిలను తక్షణం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పిస్తూ శాశ్వత నియామకాలు చేయాలనీ,భవిష్యత్తులో ఇలాంటి తొలగింపులు జరగకుండా స్పష్టమైన పాలసీ రూపొందించాలనీ,ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేసే కాంట్రాక్ట్ సిబ్బంది అందరికి సమాన హక్కులు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు .అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.లేకపోతే నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేయవలసి వస్తుందని కే బాబు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్చరించారు.

# పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు: మదన్ మోహన్

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధిలి**

హైదరాబాదులోని హొటల్ దస్పల్లలో మహా న్యూస్ చైర్మన్ మారేళ్ల వంశీ కుమారుడు చాణక్య ధోతి సెర్మని ఫంక్షన్లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు శ్రీ వేమ్ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రాజకీయ, మీడియా, వ్యాపార రంగ ప్రముఖులు పాల్గొన్నారు.



# చేపల వేట కోసం వెళ్లి మత్స్య కార్మికుడు మృతి

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

ఎల్లారెడ్డి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కొండ సాయవ్వ, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, తన భర్త కొండ సంగయ్య (వయస్సు 52 సంవత్సరాలు) రోజూ మాదిరిగా ఈ రోజు కూడా తన గ్రామ శివారులోని నిజాంసాగర్ బ్యాక్ వాటర్లో చేపలు పట్టేందుకు వెళ్లి కనిపించకుండా పోయాడని, మధ్యాహ్నం 1:30 గంటలకు చేపలు పట్టడానికి వెళ్లిన కొందరు వ్యక్తులు ఆయన తెప్ప మాత్రమే నీటిలో కనిపించిందని తెలిపారు.ఫిర్యాది కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అయినటువంటి కొండ పోచయ్య, కటికల బాలాజీ, వేముల సాయిబాబు, కొండ మహేష్ కలిసి సాయంత్రం వరకు ఆయనను వెతికారు. సాయంత్రం 5 గంటలకు కొండ సంగయ్య మృతదేహం నీటిలో కాళ్లకు నాచు చుట్టుకొని కనబడింది. కాబట్టి తన భర్త తెప్ప నుంచి ప్రమాదవశాత్తు నీటిలో పడి, కాళ్లకి నాచు చుట్టుకొని మృతి చెందినట్టు ఫిర్యాదుఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి అమోఘం

## - లింగంపేట్ కాంగ్రెస్ అధ్యక్షుడి ప్రశంసలు

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు మదన్ మోహన్ రావు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అద్భుతంగా ముందుకుసాగుతున్నారని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యంగా లింగంపేట్ మండలంలో సీసీ రోడ్ల నిర్మాణం, అలాగే ప్రతిష్టాత్మకమైన ఇంటిగ్రేటెడ్ కాలేజ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే చూపిన కృషి, పట్టుదల అమోఘమని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో ప్రత్యేక చొరవ బుర్ర నారాగౌడ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ పదవి చేపట్టిన 18 నెలల కాలంలోనే లింగంపేట మండలంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక కీలకమైన అభివృద్ధి పనులను చేపట్టారని తెలిపారు.సీసీ రోడ్ల నిర్మాణంగ్రామాలు, మౌలిక వసతులు మెరుగుపర్చడంలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి మదన్ మోహన్ రావు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, దీంతో ప్రజలు రవాణా పరంగా ఎదుర్కొంటున్న సమస్యలు చాలా వరకు తీరాయని నారాగౌడ్ వివరించారు.అంతర్జాతీయ కాలేజ్ ఏర్పాటు నియోజకవర్గ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించే లక్ష్యంతో లింగంపేట్ మండలానికి ఇంటిగ్రేటెడ్ కాలేజ్ ఆఫ్ ఇంటర్నేషనల్ను తీసుకురావడంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ చేసిన కృషి చిరస్మరణీయమని నారాగౌడ్ కొనియాడారు. ఈ కాలేజ్ ఏర్పాటుతో లింగంపేట మండలం విద్యా కేంద్రంగా మారుతుందని, స్థానిక విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.నిరంతర ప్రజా సేవకేవలం హామీలు ఇవ్వడం కాకుండా, వాటిని అమలు చేయడంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని బుర్ర



నారాగౌడ్ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఎల్లారెడ్డిని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఆయన సేవలు గర్వకారణమని నారాగౌడ్ తెలియజేశారు. ఎమ్మెల్యే చేస్తున్న కృషికి నియోజకవర్గ ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రతి అడుగులో మానవత్వంసామాజిక సేవలో విశ్వగురువుగా నిలిచిన

## - ఉప్పల శ్రీనివాస్ గుప్తా

**నీలగిరి వార్త:ది**



ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మరియు ఉప్పల ఫౌండేషన్ అధ్యక్షుడు ,ప్రస్తుత టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఉప్పల పౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పేదల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారు . పుస్తెలు, మట్టెల పంపిణీ: దినిరుపేద కుటుంబాలకు చెందిన వధువులకు ఆయన పుస్తెలు 8,500 కుటుంబాలకు గత రెండు దశాబ్దాలుగా పుస్తె మట్టెలు పంపిణీ చేస్తున్నారు . బంగారం 2 లక్షలకు పరిగెడుతున్న ఎక్కడ వెనక్కు తగ్గకుండా నిరుపేదల పెండ్లి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు ఈ సేవా కార్యక్రమం పేదల పెళ్లిళ్లకు ఎంతగానో ఉపయోగపడింది. 2). అమావాస్య అన్నదాన కార్యక్రమాలు:ది అమావాస్య రోజులలో అన్నదాన కార్యక్రమం నిరంతరం పేదలకు ఆహారం అందించే కార్యక్రమాలను చేపట్టారు. ముఖ్యంగా, కరోనా సమయంలో ప్రతిరోజూ వేలాది మందికి ఆహార పొట్లాలు, నీళ్ల ప్యాకెట్లు అందించారు.కరోనా టైంలో కిట్లు పంపిణీ: కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో పేదలకు ఉప్పల శ్రీనివాస్ గుప్తా కిట్లు పంపిణీ చేశారు. సుమారు 1,400 కరోనా కిట్లను నిరుపేదలకు అందించారు.

**ఇతర సేవలు:**

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. 'గిఫ్ట్ ఎ స్మైల్' కార్యక్రమంలో భాగంగా రూ. 25 లక్షలు వెచ్చించి ఒక కొత్త అంబులెన్స్ను విరాళంగా అందజేశారు.ఐవీఎఫ్ (అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్) ఆధ్వర్యంలో ఐఏఎస్ చదువుతున్న విద్యార్థులకు కూడా ఆర్థిక సహాయం చేశారు. అంతేకాకుండా నిరంతరం ఇంట్లో వచ్చిన పేద అతిథులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజన కార్యక్రమం తన ఇంటికి వచ్చిన పేదవాళ్లకు అందుబాటులో ఉంచుతాడు. మదర్ తెరిసా మార్గమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు.

# సమ్మక్క సారక్క శివరాత్రి జాతర వరకు రాజన్న ఆలయా దర్శనాలు కొనసాగించాలి

**భీమేశ్వర ఆలయంలో భక్తులకు వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు ఉన్నాయా...?-భీమేశ్వరాలయంలో నత్త నడకన సాగుతున్న తాత్కాలిక పనులు-భక్తుల మనోభావాలు మీకు పట్టవా**

**మరో మూడు నెలల దాకా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే సహించేది లేదు-బిఆర్ఎస్ పట్టణ శాఖ డిమాండ్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని అభివృద్ధిలో భాగంగా సమ్మక్క సారక్క మహాశివరాత్రి జాతర తర్వాత మూసివేసి అభివృద్ధి చేస్తే భక్తుల మనోభావాలను కాపాడిన వారవుతారని బిఆర్ఎస్ పట్టణ శాఖ డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఆదివారం భీమేశ్వర ఆలయంలో భక్తులకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కోడె మొక్కు, అర్జిత సేవల భక్తులకు ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ నిన్నటి రోజున ఆలయ అధికారులు ప్రభుత్వ విప్ భీమేశ్వర ఆలయంలో కోడెమొక్కు అర్జిత సేవలు ఏర్పాటు చేశామని ప్రకటనలు చేసి, తీరా సాయంత్రంలోపే రెండు రోజుల్లో గుడి మూసివేస్తామని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. భీమేశ్వర ఆలయంలో భక్తులకు కోసం దాదాపు 3కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన పనులు ఎక్కడికక్కడనే నత్తనడకన సాగుతున్నాయని ఇప్పటివరకు కోడే కట్టేయడానికి సరైన స్థలం లేదని ఫ్లోరింగ్ కూడా పూర్తి కాలేదని, ఎలాంటి ఏర్పాట్లు పూర్తికాకముందే భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు పూర్తిస్థాయిలో వసతులు ఏర్పాటు చేసిన తర్వాతే రాజన్న ఆలయం మూసివేయాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. వసతులు ఏర్పాటు చేయకముందే ఎందుకంత తొందరలో ఆలయాన్ని మూసివేస్తున్నారని దీనిపై సరైన స్పష్టత



ఇవ్వాలన్నారు అలాగే రాజన్న ఆలయం ఇలా అభివృద్ధి చేస్తారో ఇంతవరకు డిపిఆర్ ఇవ్వలేదని ఎలా అభివృద్ధి చేస్తారో దానిపై కూడా స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పాలన అధికారులు, ఆలయ అధికారులు రాజన్న ఆలయ అభివృద్ధి కాలపరిమితి, భీమేశ్వర ఆలయంలో భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసిన తర్వాతనే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజన్న ఆలయాన్ని నమ్ముకుని 5వేల పైగా చిరు వ్యాపారులు జీవనం సాగిస్తున్నారని మరి వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకో వాలన్నారు సొంత నిర్ణయాలు పనికిరావని రాజన్న ఆలయం మన రాష్ట్రానికే పెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతుందని అది గుర్తుంచుకోవాలని తెలిపారు. మూడు నెలల తర్వాతనే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేసి భీమేశ్వరా లయంలో భక్తులకు సకల వసతులు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు మారం కుమార్ సిరిగిరి చందు గోలి మహేష్, జోగిని శంకర్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్ వాసాల శ్రీనివాస్ సంపునూరి మల్లేశం గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి చేపూరి రవీందర్, సత్యనారాయణ రెడ్డి, పోతూ అనిల్ కుమార్, గజ్జల రమేష్, సందీప్, తదితరులు ఉన్నారు.

# నూతన బిజెపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాఎం ఎన్. గౌతమ్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన

## : పైడిఎల్లారెడ్డి

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ (బిజెపి) నూతన జనరల్ సెక్రటరీగా ప్రమాణ స్వీకారం చేసిన గౌతమ్ రావుని బిజెపి రాష్ట్ర నాయకులు డాఎం పైడి ఎల్లారెడ్డి హైదరాబాద్లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా . గౌతమ్ రావు కి ఎల్లారెడ్డి పుష్పగుచ్ఛం అందించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి గౌతమ్ రావు కృషి చేస్తారని, ఆయన నాయకత్వంలో బిజెపి మరింత పురోగమిస్తుందని ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి ఆకాంక్షించారు.ఈ భేటీలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. నూతన జనరల్ సెక్రటరీగా నియమితులైన గౌతమ్ రావుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# 56వ డివిజన్ లో మహంకాళి బీరప్ప దేవాలయంలో నీటి వసతి...

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

బోరు మంజూరు కొరకు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు, 59 వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ రెడ్డెడ్డి శ్రీనివాస్ (బాలు) కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కోరగా వెంటనే స్పందించి ఎంపీ నిధుల నుండి బోరును మంజూరు చేసి మోటర్ ను బిగించి రెడ్డెడ్డి శ్రీనివాస్ (బాలు) చేతుల మీదుగా ఈ రోజు ప్రారంభోత్సవం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో 163 వ పోలింగ్ బూత్ అధ్యక్షులు పబ్బల్ల ఆంజనేయులు, 166 వ పోలింగ్ బూత్ అధ్యక్షులు దయ్యాల కరుణాకర్, పెద్ద కురుమ కర్రె బీరయ్య, కర్రె రాజమల్లయ్య, గుండారం శ్రీనివాస్, దయ్యాల శేఖర్, పబ్బల వీరయ్య, పెద్ది లక్ష్మీనారాయణ, దయ్యాల బాలు, కర్రే రాజు, మేకల నరసయ్య, మేకల నారాయణ, దయ్యాల సంజీవ్ కుమార్, పబ్బల హనుమంతు, కర్రె శ్రీనివాస్, బిర్లా మురళి మరియు కులజులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా 15 నమండల కేంద్రాల్లో ఆందోళన

**దేవరాపల్లి/ చీడికాడ. నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వ,పోలీసులు తీరును ఖండిస్తు ఈనెల 15 న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోను ఆందోళనులు చేపడ తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న స్పష్టం చేసారు.నక్కపల్లి మండలం లోని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు యం అప్పలరాజు గ్రుహ నిర్భాందాన్ని ఖండిస్తు ఆదివారం దేవరాపల్లిలో సిపిఎం శ్రేణులతో నిరసన తెలిపారు. అనంతరం అయిన మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో రాజయ్య పేటలో బల్క్ డ్రగ్స్ పార్క్ కు వ్యతిరేకంగా వేలాది మంది మత్స్యకారులు సాంతియుతంగా అందోన చేస్తున్నారని దీన్ని పరిశీలించ డానికి రాష్ట్ర హోంమంత్రి అనిత గతనెల 29 న వెళ్ళారని తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులు కారును అడ్డుకుని ఆందోళన చేపట్టారని దీనికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు యం అప్పలరాజె కారణ మంటూ నాటి నుండి నేటివరకు అప్పలరాజును గ్రుహ నిర్బంధంలో ఉంచి కనీష అవసరాలకు కూడా వెళ్ళనియ్య కుండా చేయడం జరుగుతుందని ఇది పూర్తిగా అప్రజాస్వామిక మన్నారు.ప్రభుత్వం ఈవిధంగా చేయడాన్ని వెంకన్న తీవ్రంగా తప్పు బట్టారు. ప్రజా ఉద్యమ కారుల పై పోలీసులు రోడ్డుకాసి దొంగలకు ఇంటి దగ్గర కాపలా పెట్టినట్లు పెట్టడం అత్యంత హెయమైన చర్యని అన్నారు. ఇటువంటి చర్యలు వల్లనే పోలీసులు పై ప్రజలకు పూర్తిగా విశ్వాసం గౌరవం పోతుందని తెలిపారు.ప్రభుత్వం పోలీసులు అప్పరాజు గ్రుహ నిర్బంధం ఆపాక పోతే జిల్లా లోని మొత్తం సిపిఎం పార్టీ క్యాడర్ ను సభ్యులను ఛలో,నక్కపల్లి కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. ఇప్పటికే నక్కపల్లి మండలం రాజయ్య పేటలో బల్క్ డ్రంగ్ పార్క్ వద్దంటు మత్స్యకారులు శాంతి యుతంగా నిరసన తెలియ జేస్తున్నారని ప్రజలపై ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం ఉన్న వెంటనే నిలుపుదల చేయాలి తప్ప మత్స్యకారుల అభిప్రాయాలను గౌరవించి కుండా బల్క్డ్రగ్ పార్క్ ఎర్పాటు చేస్తామంటె జిల్లాలోని మత్స్యకారులు అందరు చూస్తు ఊరుకోరని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చేబుతారని తెలిపారు.ప్రజా స్వామ్యంలో నిరసనను స్వేచ్ఛగా తెలియ జేసే హక్కు ప్రజలకు ఉంటుందన్నారు గంగమ్మను నమ్ముకోని బ్రతుకు తున్న మత్స్యకారులపైన పదేపదే




నిర్భందాలు ప్రయోగించడం అప్రజాస్వామికంగా వ్యవ హారించడం తీవ్ర అభ్యంతర కరమన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు బల్క్డ్రగ్ పార్కు ప్రమాద కరమని నిన దించిన హోంమంత్రి అనిత కీ నేడు అధి కారంలోకి రాగానే బల్క్ డ్రంగ్ పార్క్ ప్రమాదకరం కాకుండా పోతుందా అని ప్రశ్నించారు అనిత ఇటు వంటి చర్యలకు పూనుకుంటే ప్రజలకు భవిష్యత్తు లో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు బల్క్ డ్రగ్ పార్క్తో మత్స్యకారుల జీవనోపాధి, స్థానిక ప్రజల ఆరోగ్యం, పర్యా వరణానికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ పార్క్ నిర్మాణంతో సముద్ర కాలుష్యం పెరిగి మత్స్య సంపద నాశనం అవుతుందని. దీని ఫలితంగా వేలాది కుటుంబాలు తమ జీవనా ధారాన్ని కోల్పోతారని అన్నారు ప్రభుత్వం అభివృద్ధి పేరిట ప్రజల పునరా వాసం,జీవన భద్ర తలను పక్కన పెట్టి, కార్పొరేట్ లాభాల కోసం మాత్రమే కృషి చేస్తోందని. ప్రజల మనో భావాలను గౌరవించ కుండా, స్థానిక ప్రజల అభి ప్రాయాన్ని పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈవిధంగా వ్యవహరించడం సరైనది కాదని వెంటనే పోలీసులు నిర్బంధాన్ని ఆపాలని సిపిఎం పార్టీ అప్పలరాజు గ్రుహ నిర్బందాన్ని ఆపాలని లెదంటే ఈనెల 15 జిల్లా లోని అన్నిమండలాల్లోను అందోనులు చేస్తామని తెలిపారు దీనికి ప్రజాస్వామ్య వాదులు వామపక్ష ప్రజాసంఘాలు స్వచ్ఛందంగా పాల్గోని జయప్రదం చేయాలని వెంకన్న కోరారు.

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ లో పీఎం జన్ మన్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్,ఎంపీటీసీ కొర్రా.త్రినాధ్,వి.సాధురాం ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తుమిడిపుట్టు జంక్షన్ నుండి మెట్టగూడ వరకు ఒక్కటి నర్ర కిలో మీటర్లు తారు రోడ్డు బిడ్జీ నిర్మాణ పనులకు ఒక కోటి,ఎనభై ఏడు లక్షల,ఎనిమిది వేల (187.08) రూ, పీఎం జన్ మన్ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిందని రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మెట్టగూడ గ్రామస్థులకు,లక్ష్మీపురం స్కూల్లో వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు తీరుతుందని తెలిపారు,గతంలో రోడ్డు లేక, గెడ్డలో బిడ్జీ లేక అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రిలో వేలలన్న,నిత్యావసర సరుకులకు సంతకు లేదా డి ఆర్ డిపోకు వెళ్ళాలన్న వాహనాలు నడవక చాలా ఇబ్బందులు పడేవారు, ఇపుడు ఇబ్బందులు తీరుతునందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు,ఇందులో గ్రామస్థులు జీ.సాధు,కె.త్రినాధ్,వి.గోపాల్ జీ.బుద్దు,సోమనాథ్,రోడ్డు సూపర్ వైజర్ పాల్గొన్నారు,

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లోని అంభేరుపురం గ్రామంలో అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటుకు ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు గడి అంబేద్కర్ విగ్రహం శిధుల స్థితికి చేరుకోవడంతో నూతన విగ్రహం ఏర్పాటుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూతి కోటేశ్వరరావు సహకరిస్తున్నారని కమిటీ వర్గాలు తెలిపారు దీంతో అంబేద్కర్ విగ్రహం శంకుస్థాపనను కోటేశ్వరరావు దంపతులచే ఆదివారం ప్రారంభించారు. రెండు నెలల్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని కోటేశ్వరరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏడువాక లక్ష్మణ కుమార్, సర్పంచ్ కార్లి ఈశ్వరమ్మ, నడుపూరు దేవుడు మాస్టారు, సూరిశెట్టి గోవింద, నీటి సంఘం అధ్యక్షుడు వేగి గంగేశ్వరరావు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## పుష్ప 2 క్రేజ్.. రూ.175 కోట్ల రెమ్యునరేషన్‌తో ఇండియా టాప్ స్టార్‌గా అల్లు అర్జున్!

ఇండియన్ బాక్సాఫీస్‌ను కుదిపేసిన పుష్ప 2 ఓపెనింగ్స్ నుంచే రికార్డుల వర్షం కురిపించింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మొదటి రోజే రూ.290 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. పుష్ప 2 మొత్తం వసూళ్లు రూ.1800 కోట్లు దాటి, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక అత్యంత పెద్ద హిట్‌గా నిలిచింది. ఈ ఘన విజయంతో అల్లు అర్జున్ రేంజ్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. “పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా? ఇంటర్నేషనల్!” అన్న డైలాగ్ నిజంగా అల్లు అర్జున్ కెరీర్‌కు కూడా సరిపోతుంది..ఇప్పుడిప్పుడే గ్లోబల్ ఫాలోయింగ్ కూడా సంపాదించుకుంటున్న ఐకాన్ స్టార్‌కి మేకర్స్ నుంచి భారీ డిమాండ్ ఉంది. ఆయనతో సినిమాలు చేసేందుకు పోటీపడుతున్నారు. అయితే ఇప్పటికే పుష్ప 2 విజయంతో టాప్ లెవల్‌కి ఎక్కిన బన్నీ, తాజాగా రికార్డ్ రెమ్యునరేషన్‌తో వార్తల్లోకి ఎంటర్ అయ్యాడు. బాలీవుడ్ మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం, అల్లు అర్జున్ తమిళ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న భారీ బడ్జెట్ సినిమాకి అక్షరాలా రూ.175 కోట్లు రెమ్యునరేషన్‌గా తీసుకుంటున్నాడు. ఇది ఇప్పటివరకు ఇండియన్ హీరోకి లభించిన అత్యధిక పారితోషికం. ఈ రికార్డ్ గతంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పేరుపైన ఉండగా, ఆయనకు కొన్ని సినిమాలకు రూ.150 కోట్లు రెమ్యునరేషన్‌గా ఇచ్చారు. ఇప్పుడు ఆ మార్క్‌ను బ్రేక్ చేసి, అల్లు అర్జున్ టాప్ స్పాట్‌ను ఆక్రమించాడు. ఈ వార్త తెలిసిన బన్నీ అభిమానులు ఉత్సాహంలో మునిగి తేలుతున్నారు. “ఇది కేవలం ఆరంభం మాత్రమే, రాబోయే సినిమాతో బన్నీ హాలీవుడ్ రేంజ్‌కి వెళ్తాడు” అంటూ కామెంట్లు చేస్తున్నారు. అట్లీ డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఒక సౌత్ హీరో, తానెంత టాలెంటెడ్ అనే విషయాన్ని పుష్ప 2తో దేశవ్యాప్తంగా నిరూపించుకున్నాడు. ఇప్పుడు దేశంలోని అత్యధిక రెమ్యునరేషన్ పొందే హీరోగా నిలిచిన బన్నీ పేరు ఇండియన్ సినిమా పటములో పెద్ద పెద్ద అక్షరాలతో చెక్కబడిందనే చెప్పాలి. “తగ్గేదేలే” అన్నది ఇప్పుడిక మాట కాదు.. మార్కెట్ స్టేట్‌మెంట్ అని నెటిజన్లు తెగ కామెంట్లు పెడుతున్నారు.



## వేణు యెల్దండి ‘ఎల్లమ్మ’ ప్రాజెక్ట్ నుండి నితిన్ ఔట్.. మరో హీరోతో హిట్ కొట్టే ప్లాన్..!

డైరెక్టర్‌గా వేణు యెల్దండికి భారీ పేరు తీసుకొచ్చిన చిత్రం బలగం. ఆ సూపర్ హిట్ మూవీ తర్వాత ఆయన తెరకెక్కించబోయే కొత్త సినిమా ‘ఎల్లమ్మ’ పై గత కొంత కాలంగా టాలీవుడ్‌లో భారీ క్రేజ్ నెలకొంది. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ అధికారికంగా సెట్స్‌పైకి వెళ్లకపోవడం, హీరోయిన్, హీరో ఎంపికపై ఊహాగానాలు చక్కర్లు కొట్టడం మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మించనున్నారు. మొదట్లో ‘ఎల్లమ్మ’ సినిమాలో యంగ్ హీరో నితిన్ హీరోగా నటించనున్నారని ప్రచారం జరిగింది. దిల్ రాజు స్వయంగా ఒక కార్యక్రమంలో ఇది వెల్లడించారు. అంతేకాదు, నితిన్ నటించిన ‘తమ్ముడు’ సినిమా రిలీజ్ అయిన తర్వాతే ఈ ప్రాజెక్ట్ మొదలవుతుందని ప్రకటించారు. అయితే ఇటీవల నితిన్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి. దీంతో ‘ఎల్లమ్మ’ లో హీరోగా మరొకరిని తీసుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని టాక్. నితిన్ స్థానంలో మొదటగా శర్వానంద్ పేరు వినిపించింది. కథ వినిపించగా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని కూడా ప్రచారం జరిగింది. కానీ తాజాగా సోషల్ మీడియాలో కొత్త పేరు హల్‌చల్ చేస్తోంది. అది ఎవరో కాదు ఇటీవల ‘కిష్కింధపురి’ సినిమాతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఇప్పటికే నిర్మాతలు బెల్లంకొండతో చర్చలు జరుపుతున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ‘ఎల్లమ్మ’ ప్రాజెక్ట్ బెల్లంకొండ కాంపౌండ్ లోకి వెళ్లిందన్న వార్తలు వైరల్‌గా మారాయి. మేకర్స్ త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్టు కూడా సమాచారం. వేణు యెల్దండికి దిల్ రాజు బలమైన సపోర్ట్ అందిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్‌ను శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై తెరకెక్కించనున్నారని సమాచారం. అన్నీ అనుకున్నట్లే జరిగితే, వచ్చే కొన్ని వారాల్లోనే ఎల్లమ్మ మూవీకి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం బెల్లంకొండ సాయి శ్రీనివాస్, ‘టైసన్ నాయుడు’ అనే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. డిసెంబర్‌లో ఈ సినిమా విడుదలకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే ‘కిష్కింధపురి’ హిట్ తర్వాత ఆయనకి మళ్లీ క్రేజ్ పెరిగింది. ఇప్పుడు ‘ఎల్లమ్మ’ లాంటి ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమాలో ఆయన భాగం కావడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయింది. మొత్తానికి ‘ఎల్లమ్మ’ ప్రాజెక్ట్ ఎవరితో సెట్స్‌పైకి వెళ్తుందనేది అధికారిక ప్రకటన వచ్చేంతవరకూ వేచి చూడక తప్పదు



## శ్రీకాంత్ అడ్డాల కథ నాకు బాగా నచ్చింది : కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం నటిస్తోన్న చిత్రం కే-ర్యాంప్ . యూత్‌ఫుల్ ఎంటర్టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం అక్టోబర్ 18న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో కిరణ్ అబ్బవరం టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది.అయితే టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాలతో సినిమా చేస్తున్నట్టు ప్రకటించి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేశాడు కిరణ్ అబ్బవరం. శ్రీకాంత్ అడ్డాల మూవీ గురించి మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ లైన్‌లో ఉంది. నాకు కొత్త బంగారు లోకం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలంటే చాలా ఇష్టం. శ్రీకాంత్ అడ్డాల సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమా లాంటి జోనర్ కథతో నా దగ్గరకు వచ్చారు. నాకు చాలా బాగా నచ్చింది. మీ నుంచి అందరూ ఆశించేవి ఇలాంటి సినిమాలే అని శ్రీకాంత్ అడ్డాలతో చెప్పానన్నాడు.ఇక ఈ సినిమా పక్కా విలేజ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని కిరణ్ అబ్బవరం చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. యాక్టర్ రానా దగ్గుబాటి ఈ చిత్రానికి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించనున్నాడట. ఈ చిత్రం వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనుందట.కిరణ్ అబ్బవరం మరోవైపు ఓ వెబ్ సిరీస్‌ను కూడా చేయబోతున్నట్టు చెప్పాడు. ఈ ప్రాజెక్ట్ పొలిటికల్ డ్రామా నేపథ్యంలో ఉంటుందని కూడా క్లారిటీ ఇచ్చేశాడు.





## ముక్కోణపు ప్రేమకథల్లో ప్రత్యేకం

‘దర్శకురాలు నీరజ ఈ కథ చెప్పినప్పుడు అద్భుతంగా అనిపించింది. ముక్కోణపు ప్రేమకథల్లో ఇప్పటివరకు రానటువంటి వినూత్నమైన పాయింట్ ఇది. తప్పకుండా ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తుంది’ అని చెప్పింది కథానాయిక రాశీఖన్నా. సిద్ధు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టిలతో కలిసి ఆమె నటించిన తాజా చిత్రం ‘తెలుసుకదా’ ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మాతలు. ఈ సందర్భంగా శనివారం రాశీఖన్నా విలేకరులతో ముచ్చటించింది.ఇప్పటివరకు తాను ఎన్నో ప్రేమకథా చిత్రాల్లో నటించానని, కానీ ఈ స్టోరీలోని వినూత్నమైన పాయింట్ బాగా ఆకట్టుకుందని చెప్పింది. ‘ఇందులో నా పాత్ర పేరు అంజలి. స్వతంత్ర భావాలు కలిగిన యువతిగా కనిపిస్తా. డైరెక్టర్ మూడు ప్రధాన పాత్రల్ని అద్భుతంగా డిజైన్ చేసింది. ఈ సినిమా చూసిన తర్వాత ప్రేమ, దాని తాలూకు పరిధి గురించి కొత్త విషయాలు తెలుసుకుంటారు’ అని చెప్పింది రాశీఖన్నా.తనకు స్వతహాగా మైథలాజికల్ సినిమాలు చాలా ఇష్టమని, అలాగే హారర్ స్టోరీస్‌ను కూడా ఇష్టపడతానని ఆమె పేర్కొంది. పవన్‌కల్యాణ్‌తో కలిసి ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ చిత్రంలో నటించడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ అని, ఆయన ఫాలోయింగ్ నెక్స్ట్ లెవల్ అంటూ కొనియాడింది రాశీఖన్నా.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.